గోలకొండ పత్రిక చందాధరలు
సంవత్సరానికి
ఆరు నెలలకు
మూడు నెలలకు
విడిగా
అనిబాధకం సంచిక
మూడు నెలలకు తక్కువ

గోలకొండ పత్రిక

Estd. 1930 102024 సహాధికారి: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H. 93

సంపుటి: 19 సంచిక: 125 హైదరాబాదు సోమవారం 16-5-1966 4 పేజీలు 7 పైసలు

66 67-సంవత్సరానికై లభించగల విదేశీ సహాయం

న్యూఢిల్లీ, మే 15

1966-67 సంవత్సరానికై భారత సహాయక దేశాలు ఇవ్వనున్న సహాయం జూలై నెల మధ్యలో వెల్లడి అగుదు. గతసంవత్సరం ప్రపంచబ్యాంకు మరియు ఈసహాయక దేశాలు 1050మిలియన్ డాలర్ల నుఇచ్చాయి. ఈసంవత్సరం ఇంతకన్నా ఎక్కువ మొత్తమే లభించగలదని ప్రపంచబ్యాంకు వర్గాలు మాదిరిలాయి. ఈ సహాయములో మూడింట రెండువంతులు యునైటెడ్ స్టేట్స్ మరియు ప్రపంచబ్యాంకు నుండే లభిస్తుంది.

నదీజలాల వివాదంలో ఆంధ్రప్రదేశ్ వాదన

దేశఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల పట్టు

ప్రజాస్వామ్యపు మనుగడకు ప్రమాదకరమని కేంద్ర రవాణామంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి హెచ్చరిక

కరీంనగరు, మే 15

దేశ ఆర్థిక వ్యవస్థమీద కొద్దిమంది పెట్టుబడిదారులు ఆధిపత్యం వహిస్తున్నారనీ, ఇది ప్రజాస్వామికపు మనుగడకు ప్రమాదకరమని కేంద్రరవాణామంత్రి శ్రీసంజీవరెడ్డి అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ యువజన కాంగ్రెసు సదస్సును ప్రారంభిస్తూ శ్రీరెడ్డి ఈవిషయాన్ని చెప్పారు.

ఈవిధమైన అడ్డు, మానవుడికి మానవునికి మధ్యనున్న అంతరాన్ని క్రమంగా తొలగించాలనీ, కాంగ్రెసులో ప్రజలుతున్న ముఖ్యమైన బాధ్యతను తొలగించాలని మంత్రి చెప్పారు.

సదస్సుకు అధ్యక్షతవహించిన ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, యువకులు అవకాశాలకు చేతిలో పడకూడదని అన్నారు. దేశం ఎదుర్కొంటున్నపలు సమస్యలను తెలుసుకోవాలన్నారు.

బహిరంగసభ

నగరంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విశాఖలో ఉక్కుకర్మాగారం నిర్మాణంచేయుటకు అనుకూలమైన నిర్ణయాన్ని కేంద్రంతీసి కొనగలరన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

రాష్ట్రములో కరువు పరిస్థితిగన్నా ఆహారకొరత ఏర్పడిన రాష్ట్రాలకు ఆహారధాన్యాలను సప్లయిచేస్తున్నాం అన్నారు ఒక్క తేరళతో రెండులక్షల టన్నులు పంపినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

వ్యవసాయంమీద మాత్రమేఆధారపడితే ప్రయోజనంలేదనీ రాష్ట్రఆర్థిక వ్యవస్థను పెంపొందించి, అదనపు ఉద్యోగాలు కల్పించటం ప్రభుత్వకర్తవ్యమన్నారు.

ఆర్థిక సహాయానికి జూన్‌లో శ్రీమెహతా రష్యా యాత్ర

కొత్తఢిల్లీ, మే 15

వచ్చే జూన్ మాసములో వాల్గవ ప్రణాళిక పారిశ్రామికపులకు సోవియట్ ఇవ్వగలిగిన సహాయం ఎంతో తెలుసుకొనుటకు ప్రణాళికలమంత్రి శ్రీఅశోక్ మెహతా వెళ్ళారు.

ఈవిషయాన్ని శ్రీమెహతాపత్రికా ప్రతినిధులకు తెలిపారు.

కస్పార్టియం సహాయం లభించని పారిశ్రామికపులకు సహాయం ఇమ్మని మీరు సోవియట్ నుండోరుతారాఅన్న ప్రశ్నకు సమాధానమిస్తూ. ఆర్థికంగా కాక తమ కిష్టంవచ్చిన పారిశ్రామికపులకు సహాయము ఇమ్మని కోరుతామన్నారు.

హంగెరికి గూడా శ్రీఅశోకమెహతా ప్రయాణం

న్యూఢిల్లీ, మే 15

వాల్గవ ప్రణాళికాపథకాలకై హంగెరి ప్రభుత్వం ఇవ్వదలచిన రు 25 కోట్ల ఋణాన్ని గూర్చి చర్చించుటకు కేంద్రప్లానింగ్ మంత్రి శ్రీఅశోక్ మెహతా హంగెరి వెళ్ళగలరు జూన్ 15 వ తేదీన శ్రీమెహతా మాస్కో వెళ్ళుతున్నారు. అక్కడ సోవియట్ నాయకులతో భారత వాల్గవపంచవర్ష ప్రణాళికకు సోవియట్ యూనియన్ నుండి లభించగల సహాయాన్ని గూర్చి చర్చలజరుపుతారు.

సిక్కులకు స్వయం నిర్ణయాధికారం అన్న సమస్యేలేదు

ఇబ్బందులు కల్పించవద్దని మాస్టరు తారాసింగ్‌కు హోంమంత్రి హెచ్చరిక

కొత్తఢిల్లీ, మే 15

సిక్కులకు స్వయంనిర్ణయాధికారం అన్నది ఊహాతీతం అనీ, అట్టి పథకాలాన్ని ప్రభుత్వంసహింపదనీ మాస్టర్ తారాసింగ్‌నూ, వారి అనుచరులను హోంమంత్రి గుల్జారీలాల్ నందా హెచ్చరించారు

పంజాబు పునర్వ్యవస్థీకరణ సమస్యపై లోకసభలో ప్రసంగిస్తూ హోంమంత్రి దేశభద్రతకు ప్రమాదం సంభవించే ఏపనినీ తాను సహించనని చెప్పారు.

జాతీయోద్యమపు దృష్ట్యానే భాషాప్రాతిపదికపై విభజిస్తున్నామని శ్రీ నందాచెప్పారు.

మాస్టర్ తారాసింగ్, వారి అనుచరుల దౌర్జన్యంపై వివరముగా ప్రసంగిస్తూ, దేశములో యిప్పటికే ఉన్న సమస్యలు చాలునని, మాస్టర్ తారాసింగ్ కొత్తవాటిని తేవటం మంచిది గాదనీ హోంమంత్రి అన్నారు.

మలేసియాతో ఇండోనేషియాలో శాంతి సంప్రదింపులు

జకార్తా, మే 15

ఇండోనేషియా ప్రభుత్వం విదేశాంగ మంత్రుల స్థాయిలో మలేసియాతో శాంతి సంప్రదింపుల జరుపగలదు- పెనిడెంట్ సుకర్నో మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్‌ను కలువడానికి అంగీకరించాలని గూడా తెలుస్తున్నది.

145. వ సం॥ ఒప్పందానికి మహారాష్ట్ర వ్యతిరేకత

హైదరాబాదు, మే 15

నదీజలాల పంపక వివాదం చర్చించుటకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దిన్న ఇచ్ఛటికివచ్చారు.

195. వ సంవత్సరపు ఒప్పందంమీద మహారాష్ట్ర అభిప్రాయం తమిటీలన్న ప్రతిపాదించి ప్రశ్నకు సమాధానము చెబుతూ అన్నారు మహారాష్ట్ర ఎక్కడున్నది అని ఎదురుప్రశ్న వేశారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తులు వివరణ

హైదరాబాదు, మే 15

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలి అహమ్మద్ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి ఇరిగేషన్ మంత్రి ఎ. నీలకంఠాపా రెడ్డి ఇరిగేషనుశాఖ అధికారుల అభిప్రాయాలను కృష్ణా దామోదర నదీజలాల సంపకం గూర్చి విన్నారు.

ఈ వివాదములో ఆంధ్ర ప్రదేశ్ వాదన ఏమిటో తెలుసుకున్నారు. 1951లో ఈ ఉభయనదుల జలాల ఉపయోగం గూర్చి చేసుకున్న ఒప్పందాన్ని గూర్చి ఆంధ్రప్రభుత్వ నాయకులు తెలిపిన అంశాలను విన్నారు- కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి పేటు మంత్రి చాక్లర్ కె. ఎల్. రావు గూడా వీరిచర్చలకు హాజరయినారు

ఈ సమావేశానంతరం కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి పత్రికాధికులతో మాట్లాడుతూ ఆంధ్ర మైసూర్ మహారాష్ట్ర ముఖ్య మంత్రులు అవసరమనుకుంటే 1951లో ఈ నదీ జలాల వినియోగం గూర్చి చేసుకున్న ఒప్పందాన్ని సవరించుకోవచ్చు నన్నారు- మిగతా ముఖ్యమంత్రులకు వలెనే ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గూడా దేశ సాముదాయక ప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని ఈ నదీ జలాల పంపకంపై ఒక అంగీకారానికి రావడానికి తోడ్పడ గలమని హామీ ఇచ్చారన్నారు వీరు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ వీరు దేశ ప్రధాన సమస్య ఆహారోత్పత్తిని పెంచడమేనని ఆహారధాన్యాల ఉత్పత్తి ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి సౌకర్యాల పెంచేపు అవసరమన్నారు- నదీ జలాల వివాదంపై తాము ఎట్టి అభిప్రాయాన్ని తెలుపరించ జాలమని ఓరిమితో సంప్రదింపుల జరిపి అన్ని పక్షాలకు అంగీకార యోగ్యమయిన పరిష్కారాన్ని సాధించాల్సి ఉన్నదన్నారు అన్నిపక్షాల అంగీకారముతోనే అభివృద్ధిని సాధించడం తగు నన్నారు- ప్రతిరాష్ట్రం ఎక్కువనీరు కావాలని కోరుతున్నదని కొత్త ఒప్పందాన్ని చేసుకొనడానికి 1951 ఒప్పందం అడ్డంకి కాదని పరస్పర అంగీకారముతోనే ఒప్పందానికి రావడము సాధ్యము కాగల దన్నారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రితో మొత్తం రెండుగంటలసేపు నదీ జలాల వివాదంపై చర్చలు జరిపారు- రాష్ట్రాల పునర్నిర్మాణమువల్ల అవసరమయిన మేరకు తప్ప 1951 నదీజలాల ఒప్పందాన్ని సవరించుట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నది. 1963లో కేంద్ర ఇరిగేషన్ మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిం కాకాలిగా చర్యలు కృష్ణాగోదావరి నదీ జలాలను పంచుతూ చేసిన నిర్ణయాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది. ఇంతకన్నా ఈ నదీజలాల పంపకంలో సవరింపులను ఆమోదించడం సహేతుకం కాదని అనుట ఈసదుపాయం ఎంత నీరు లభించగలదో మదింపు చెయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. అలాట్ చేయబడిన నీరు మరియు నిష్పత్తి ప్రమాణంలో ఎవరు ఉపయోగించుకుంటున్నారో గమనించి అట్టి రాష్ట్రాలవారలకు ప్రాధాన్యతఇవ్వాలని నదీపరివాహక ప్రాంతాల్నిఅట్టి శాఖ నదీలోయమట్టి నీటిని ఇవ్వాలని కాటక ప్రాంతాల అవసరాలను గమనించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాదిస్తున్నది. కృష్ణా నదీ జలాలను దక్షిణదిశగా మళ్ళించరాదనిగూడా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరింది. గోదావరి జలాల కృష్ణానదిలోకి మళ్ళించే విషయమై కేంద్రం ప్రతిపాదనల పిద్దంచేయాలని కోరింది.

సోమశిల ప్రాజెక్టు మంజూరునకై విజ్ఞాపన పత్రం

శ్రీ ఫక్రుద్దీన్‌కు నెల్లూరు ప్రముఖులచే సమర్పణ

హైదరాబాద్, మే 15

సోమశిల ప్రాజెక్టు నిర్మాణాన్ని మంజూరుచేయవలసిందిగా నిన్న ఇక్కడ కేంద్ర నీటిపారుదల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహమ్మద్‌కు నెల్లూరుకు చెందిన శాసనసభ్యులు, కాంగ్రెసు నాయకులు ఒక మెమోరాండం సమర్పించారు.

రాష్ట్రంలో కెల్లా మూడవ పెద్దనదిగా ఉన్న పెన్నారునది మైసూరునుండి అయలుదేరి నెల్లూరుగుండా ప్రవహిస్తున్నదని నెల్లూరువద్ద ఆ నది ప్రవాహముపై సోమశిల ప్రాజెక్టును నిర్మించడం ఉపయుక్తంగాగలదని వీరుఅభ్యర్థించారు

మెమోరాండంపై సంతకాలుచేసిన వారిలో శాసనసభ్యులు శ్రీ ఎ. సర్వేశ్వరరావు, నెల్లూరు డి.సి.సి. కార్యదర్శి శ్రీ పి. వెంకటరెడ్డి, ఎ.పి.సి.సి. సభ్యులు శ్రీ కె.ఆర్. కోటిరెడ్డి ఉన్నారు.

అమెరికానుండి అత్యధికసహాయం

వస్తుందని ప్రణాళికల మంత్రి శ్రీ మెహతా వివరణ

న్యూఢిల్లీ, మే 15

అమెరికా నుండి ఇంతకు ముందెన్నడూ లభించనంతటి సహాయంవస్తుందని ప్రాజెక్టులకుగాక ఇతర అవసరాలకు ప్రపంచబ్యాంకు ఈసారి అధిక పెట్టుబడులను ఇస్తుందని, ప్రణాళికల మంత్రి శ్రీ అశోకమెహతా చెప్పారు.

దేశీయ వనరులను విశాలపంతమేరకు కూర్చుకుంటున్నాం అని వారికి స్పష్టం కావటంచేత మనకు ఇంతసహాయంవస్తున్నదన్నారు. ప్రభుత్వరంగాన్ని విస్తరింపచేస్తామనీ, పారిశ్రామిక తీర్మానాన్ని పాటించగలిగితే కొన్ని పరిశ్రమలలో అమెరికా పెట్టుబడికి మెజారిటీ షేర్లు నిస్తామనీ ప్రణాళికల మంత్రి చెప్పారు.

భారత రక్షణ వ్యయాన్ని తగ్గించుమని అమెరికా అధ్యక్షుడు మా దగ్గర ప్రస్తావించారా అన్న ప్రశ్నకు సమాధానము చెబుతూ, వారిలా అనలేదనీ, భారత పాకిస్తాన్ దేశాలు వైరంమాని దేశాభివృద్ధికి పాటుపడుమనీ అధ్యక్షులు జాన్సన్ చెప్పారని మంత్రి అన్నారు.

వాల్గవ ప్రణాళికా వ్యయాన్ని తగ్గించేది లేదన్నారు మనకు వాలుగు వేలకోట్ల రూపాయలు ఇవామంటున్నారనీ, వివరాలను మరలతో కూడు చర్చించ గోరుతున్నారనీ అన్నారు

3500మంది మధ్యతరగతి మహిళ ఉద్యోగులు

మద్రాసు, మే 15

కోయంబత్తూరులోని మహిళోద్యోగుల సౌకర్యార్థము హాస్టళ్లను నెలకొల్పి నిరవహించటానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

కోయంబత్తూరులో 3500 మంది మధ్యతరగతి మహిళోద్యోగులున్నారని, ఇరవైవరకు మహిళోద్యోగులైన అభాగ్యశక్త మహిళా సంఘాలవారు నిర్వహిస్తూ వచ్చినహాస్టల్ వసతి వలన మూసివేయ బడినదని, కారణముగా తరుచువారి, భోజన సౌకర్యాలు లేక మహిళోద్యోగులు ఇబ్బంది పడుతున్నారని. కోయంబత్తూరు లోని మహిళాజన సంఘము కార్యాలయము తెలుపటంవలన రాష్ట్రమండలి పైవిధ్యయానికి వచ్చింది. (యు.పి.యస్.)

ఆకాశవాణిలో రోజూ 9 గంటల పాటు ఉర్దూ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, మే 15

ఈరోజు నుండి ఆకాశవాణి ప్రతి నిత్యం 9 గంటలపాటు ఉర్దూ భాషలో రేడియో కార్యక్రమాలను ప్రసారం చేయాలని నిర్ణయించింది.

ఈ కార్యక్రమాలు రోజూ 6-30 గంటలనుండి 10-30 గంటలు, మధ్యాహ్నము 2 గంటల నుండి 5 గంటలు, రాత్రి 8-30 గంటల నుండి 12-30 గంటల వరకు మూడు ప్రసారాలుగా కస్తాయి.

ఈ కార్యక్రమాలను షార్ట్ వేవ్ పైన 41 15, 30 98 89.16మీటర్ల పైన వినవచ్చును.

అదనముగా మీడియమ్‌వేవ్‌పై ఈవారాలు తప్ప రాత్రి 10-35 నుండి 12-30 గంటలవరకు వినవచ్చును.

నాగార్జునసాగర్ - పోచంపాడు వంటి ప్రాజెక్టులు

నిర్మాణ బాధ్యతను కేంద్రంతీసుకొనే విషయమై చర్చిస్తానని శ్రీఫక్రుద్దీన్ వెల్లడి

హైదరాబాద్, మే 15

జాతీయ ప్రాధాన్యంగల నాగార్జునసాగర్, పోచంపాడువంటి ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసేబాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకునే అంశాన్ని తాము ప్లానింగ్‌కమిషన్‌తోను కేంద్ర ఆర్థికమంత్రితోను చర్చించగలమని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీఫక్రుద్దీన్ అలిఅహ్మద్ ఇక్కడ పేర్కొన్నారు.

ఈఅంశంపై తమ శాఖాధికారులతో సంప్రదించిమీదటకాని ప్లానింగ్ కమిషన్‌తో తాము చర్చించలేమన్నారు వీరు. వాల్గవ ప్రణాళికా కాలంలో ప్రస్తుతం నిర్మాణంలోగల ప్రాజెక్టులను పూర్తిచేసిగాని కొత్త ప్రాజెక్టులను చేపట్టడము జరుగబోదన్నారు. నాగార్జునసాగర్ నిర్మాణ వ్యయము రు. 91 కోటులైనదని సభలముగా అవసరమైన నిధులు లభించక ఇప్పుడు ఈప్రాజెక్టు నిర్మాణ వ్యయం రు. 18 కోట్లకు వచ్చిందన్నారు. నేడు వీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టుమరుసాటి హైదరాబాద్ నగరానికితిరిగివచ్చారు. రేపు వీరు పోచంపాడును చూడనున్నారు.

విజయవాడ అగ్ని ప్రమాద బాధితులకు సహాయం

హైదరాబాద్, మే 15

విజయవాడలో అగ్ని ప్రమాదాలవలన ఇండ్లుకోల్పోయినవారికి వెదురు కొంగుల సరఫరాచేయడానికై రాష్ట్ర ప్రభుత్వం రు 20 వేలను మంజూరు చేసింది, ఈఅగ్ని ప్రమాదాలలో తమ వారిని పోగొట్టుకున్న కుటుంబాలకు పంచడానికై రు 5 వేలు మంజూరు చేయబడినవి. ప్రధాని సహాయనిధి నుండి గూడా ఈ అగ్ని ప్రమాద పీడితులకు సహాయం ఇవ్వించ బడుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు.

"ఎవరినీ ఆకలితో చావనీయం"

మానా విమానాశ్రయంలో పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ ప్రధాని ప్రకటన

రాయపూర్, మే 15

దేశంలో ఎవ్వరూ ఆకలివలన మరణించకుండా ఉండుటకు తగినచర్యలు తీసుకుంటామని విన్న వత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు. మన దేశం చాలాపెద్దది కనుక ఇది చాలా పెద్దసమస్యఅని అయినా తాము చేయగలిగినదంతా చేస్తామని అన్నారు.

ఇంతకుపూర్వమే ప్రధాని పనపల్లి యాత్రలలో పర్యటించి హైదరాబాద్‌లో మానా విమానాశ్రయానికి వచ్చారు. ఈరెండు ప్రాంతాలు తీవ్ర ఖాద్యాందులను ఎదుర్కొన వలసి వచ్చిందని అయినా వారికై తగిన స్థాయి మహిళోన్నతంగా ఉన్నదని ప్రధాని చెప్పారు.

కరువుపనులు ఒరిస్సాలో తగినంత మేరకు ప్రారంభించినట్లు కూడా ప్రధాని చెప్పారు.

ఒరిస్సాలో ఆకలిచావులు సంభవించాయా లేదా అన్న విషయాన్ని తాము చెప్పలేమన్నారు. పోషకాహారలోపంవలన కొందరు మరణించవచ్చని ప్రధాని చెప్పారు. గతాన్ని గూర్చి పరిశీలనలు జరుపుటకంటే ముందురోజులను గూర్చి విచారించటం మంచిదని అన్నారు.

ఒరిస్సాలో చాలా భాగం కరువుకు గురైనదనీ, అంతమేర తాము పర్యటించే శాక్తి వ్యవధి లేకపోయిందనీ చెప్పారు-

శాశ్వత కరువు నివారణకు మధ్యరకం సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలని ప్రధాని చెప్పారు.

ముద్రాసులో ఎరువుల కర్మాగారం ఏర్పాటుకు ఒప్పందం

కొత్తఢిల్లీ, మే 15

మద్రాసులో రసాయన ఎరువుల కర్మాగార నిర్మాణానికి భారత ప్రభుత్వము అమెరికన్ ఇంటర్నేషనల్ అయిల్ కంపెనీతో ఒప్పందము కుదుర్చుకొన్నది.

దీని నిర్మాణానికి 8.5 కోట్ల డాలర్ల విదేశీమారక ద్రవ్యం, 18కోట్ల రూపాయలు అవసరం. సాలుకు రెండు లక్షలటన్నుల నత్రజని ఎరువులను, రోజుకు వెయ్యిటన్నుల ఫినిష్‌డ్ ఎరువులనూ ఉత్పత్తి చేయగలదు.

దీనిలో భారత ప్రభుత్వానికి మొత్తం షాటాలలో నూరింట 51 వంతులూ, అమెరికా కంపెనీకి 49 వంతులూ ఉంటారు. మేనేజ్‌మెంటులో ఉభయపార్టీలకూ సమానవాటా ఉంటుంది.

ఆశియాఅభివృద్ధిబ్యాంకులో ఇతరుల జోక్యం వుండదు

లోకసభలో శ్రీ భగత్ హామీ

న్యూఢిల్లీ, మే 15

అమెరికా ప్రభుత్వం ఆశియా అభివృద్ధి బ్యాంకుపై క్రమంగా ఆధిపత్యం వహించే సూచనలున్నాయని సభ్యులు వెలిబుచ్చిన భయాన్ని నిన్న లోకసభలో ఆర్థిక శాఖలో స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిరాధారమని హామీఇచ్చారు.

ఆశియా దేశాల సంయుక్తాధీనయిన నెలకొల్పబడిన ఆశియా బ్యాంకులో ఆశియన్ దేశాలకు 61 శాతం వరకు భాగస్వామ్యంవుంది. ఈ బ్యాంకు ఆశియా దేశవాసులే నిర్వహిస్తారు. కనుక ఆశియా అభివృద్ధికి యథార్థముగా ఈ బ్యాంకు పాటుపడుతున్నదని శ్రీ భగత్ చెప్పారు.

ఆశియా దేశాలమధ్య పరస్పర ఆర్థిక సహకారానికి ఆధారంగావున్న ఈ బ్యాంకు లోర్డులో భారత ప్రభుత్వము తన ప్రతినిధిని నామినేట్ చేయడానికి ప్రయత్నించగలదని మంత్రి హామీ ఇచ్చారు.

ఆ తర్వాత లోకసభలో ఆశియా బ్యాంకుకుభారతదేశం వంతుభాగాన్ని చెల్లించే బిల్లును ఆమోదించింది

బ్యాంకులో భారతదేశానికి చెందిన నిధుల నుండి ఈ భాగాన్ని చెల్లిస్తారు. కొంత విదేశీమారక ద్రవ్యంలో మరి కొంత భారత కరెన్సీలో ఈ పెట్టుబడి వుండగలదు.

వర్కింగ్ జర్నలిస్టులకు అన్వయించే చట్టాలు

అమలుకు త్రైపాక్షిక సంఘాలను ఏర్పరచాలని అఖిలభారత వర్కింగ్‌జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ అభ్యర్థన

ఎర్నాకులం, మే 15

ప్రెస్‌కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని అఖిలభారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ తీర్మానించింది.

కౌన్సిల్ సమావేశము ఇక్కడ మూడురోజులపాటు జరిగింది.

వర్కింగ్ జర్నలిస్టుల వేతన చట్టం, వేతనఅర్థరు. ఇంటరియమ్‌రిలీఫ్ అర్థరు సక్రమముగా అమలుజరప జడవందుకు తమ ఆందోళనను కౌన్సిల్ వ్యక్తం చేసింది.

పాలరాష్ట్రాలలో వర్కింగ్ జర్నలిస్టులకు అన్వయించే చట్టాలు అమలు జరిపించే యంత్రాంగం లేదనీ అందువేత యజమానులూ, జర్నలిస్టులు కోర్టులకెక్కవలసివస్తున్నదనీ ప్రకటించింది. యజమానులు దిక్కుతోచక చట్టాలను అమలుజరుపుటలేదనిఈతీర్మానంలో స్పష్టంచేసింది.

ఈపరిస్థితి దృష్ట్యా, వర్కింగ్ జర్నలిస్టులు యజమానులూ ప్రభుత్వప్రతినిధులతో త్రైపాక్షిక కమిటీలను వేసి, జర్నలిస్టులకు అన్వయించే చట్టాలు అనునవాటి పర్యవేక్షణకు వసలాలని సూచించారు ఇట్టి చట్టాలు రాష్ట్రములో ఒకటి, ప్రతిరాష్ట్రాలోనూ ఉండాలన్నారు.

మరొక తీర్మానంలో వేతనాలను ఇట్టి ప్రతికల ధరలను నిర్ణయించే చట్టాన్ని చేయాలన్నారు.

పత్రికాప్రచురణమీద వెళ్ళే బాధ్యతను ప్రభుత్వం ఒక పథకానికి రూపు రేఖలు దిద్దుతున్నది.

తము ఇప్పటికున్న కన్‌సెషన్‌లు అన్నిరకాల వర్కింగ్ జర్నలిస్టులకు కూడా లభించేట్లు చూడాలని రైల్వే మంత్రిత్వశాఖను, రైల్వే బోర్డునూ కోరుతూ మరొక తీర్మానం చేశాయి.

గుజరాత్‌లో జామ పరిస్థితులు

అహ్మదాబాదు, మే 15

గుజరాత్‌లో సుమారు5500గ్రామాలలో జామ పరిస్థితులు తలెత్తాయి. ముఖ్యంగా పంచ్‌మహాల్ జిల్లాలో మాత్రం జామం పరిపూర్ణ స్వరూపముతో తాండవిస్తున్నదనేచెప్పారు.

కరువు పరిస్థితులు ఏర్పడటం వలన గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగము ప్రబలిందని, జూన్ 1966 నాటికి 3.5 లక్షలమందికి పనులు చూపవలసిన అవసరంఉందని అంచనావేయబడింది. స్థితిని ఎదుర్కొనుటకుగాను భారీ ఎత్తున నివారణ కార్యక్రమాన్ని కొనసాగించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకానికి రూపు రేఖలు దిద్దుతున్నది.

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సం॥ రముల అనుభవము గల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంటు రిజిష్టర్డు) మగవాండ్లుగాని ఆడవాండ్లుగాని గుప్తరోగములగలవారు డాక్టరుగారిని సంప్రదించి మొదటిదినమే సరికొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు లక్షలరోగులను కాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడుపనులవల్లనైన, మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన, మరియు ఏ విధమువల్లనైన బలహీనము కల్గియుండిన మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తిలేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క పరీక్షమైన, పైత్ని, దమ్ము మీకు పనిధమైన సంకోచము లేకుండ కాగుగా చేయబడును. నరముల బలహీనత బిలిబిలిమిషన్‌లతో చేయబడును. ఒకే రోజుకాగుగా చేయబడును. సంప్రదింపు సమయము :-

ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

ముకరంజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్-(ఏ.పి.

వివాహములకు క్రొత్త సరుకులు

N.N CLOTH MERCHANT ESTD. 1914

నీలకంఠం నర్సములు
బట్టల దుకాణం

సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఫోన్. 41907

వ్యవసాయ విజ్ఞానం

జొన్న పంటకు నంకరజాతి కాటుక తెగులు

జొన్నకు 4రకాల కాటుక తెగుళ్ళు కనపడుతాయి వీటిలో ముఖ్యమైనవి.

(1). గింజలకు వచ్చే పొట్టి తెగులు. (2). వదులుగావున్నే తెగులు వీటిని ఇంకా విశదంగా పరిశీలిద్దాం. దీనివల్ల ఉత్పత్తి అంతరాయం వాగ్దానాను మీరు పొలములో తేలిగ్గా గుర్తించగలుగుతారు. వీటివల్ల పంటకు లాభనష్టం సంభవించి లాభాలు పడిపోతాయి. ముందు జాగ్రత్తవహించి మొక్కరక్షణ కవసరమయ్యే మార్గాలు అనుసరించవచ్చు యితే 10 నుంచి 20 శాతం వరకూ ధాన్యం నష్టం నివారిస్తుంది. ఒకోసారి 50-50 శాతం గూడా నష్టము సంభవించవచ్చు.

(1). గింజలకువచ్చే పొట్టి తెగులు:- దురదృష్టంకొద్దీ ఈవ్యాధి లక్షణాలను కంటికి తయారయేవరకూ కనుక్కోలేరు. అప్పుడు గూడా కంటిలోపే తెలుస్తుంది. కంటిలోని కొన్నిలేత అవ్వాగింజలూ, వ్యాధి తీవ్రతనుబట్టి నల్లటి పొడుం కప్పబడివుంటాయి. వ్యాధిని కలుగజేసే ఫంగీయొక్క విత్తనాలు ఈ నల్లటి పొడుం రూపములో కన్పిస్తాయి. వీటినే స్పోర్సుఅంటారు కంటికి కనిపించనంత చిన్నవిగా మృదువుగావుంటాయి. వ్యాధికి లోనయిన కంకిని మీ అరచేతిలో కొట్టండి. ఈ స్పోర్సు లక్షలు సంఖ్యలో పొగరూపముగా బయటకువస్తాయి. తెగుళ్ళన్నింటిలోకి ఈ కాటుక తెగులు చాలా భయంకరమైనది.

పంట మార్పిళ్ళప్పుడు ఈ నల్లటి స్పోర్సు మిగిలిన ఆరోగ్యకరమయిన ధాన్యంలో ప్రవేశించి వాటికి అతుక్కుంటాయి. ఈ రకంగా తెగులు వ్యాపిస్తుంది.

వ్యాధిగస్తమైన విత్తనాలద్వారా వ్యాపిస్తుందికాబట్టి ఈ వ్యాధిని విత్తనాలనుంచి పుట్టేకాలా దెపారు ఈవిత్తనాలు నాటేటప్పుడు తెగులు దీర్చి అంటేవుంది మొక్కతోకాటు పెరుగుతూ లోపలేవుంది కంటి తయారయ్యేవరకూ తెలియదు.

(2) వదులు తెగులు: పంటకు నష్టం కలగజేయటములో ఇది రెండవది మొదటి దానికంటే దీనిలో వ్యాధిలక్షణాలు ముందుగా తెలుస్తాయి. వ్యాధిగ్రస్తమైన మొక్కలు మిగిలిన వాటికంటే పొట్టిగావుండి కాడలు పన్నంగా వుంటాయి అన్నిటికంటే ముఖ్యమైలక్షణం వ్యాధిగ్రస్తమైన కంకులు కాలాముదురుగా తయారై మామూలుకు విన్నమైన ఆకారంలోవుంటాయి కంకిలోని గింజల్ని వ్యాధిగురయి వుంటాయి. కంకి లోల్లగావుండి, నల్లటి స్పోర్సుతో కప్పబడి పొడుగాటి బిలిప్ప కలిగి వుంటాయి

పై రెండు వ్యాధులూ మూలం, లక్షణాలు ఒకటే గాబట్టి వీటి నివారణ పద్ధతిగూడా ఒకటే అదృష్టవశాతూ ఇదిచాలా తేలిక. నూటికి నూరుపాళ్లు జయప్రదమైనది.

నివారణ: జొన్న విత్తనాలకు మామూలు గంధకం 5 కిలోల విత్తనాలకు 15 గ్రాములు లేక 8 చెంచాలు చొప్పున వాడండి. గుర్రపుని అడుగు కలిగిన మట్టిపాత్ర మూతిగుడ్డతో కట్టి దేని కాగాకడుపుతూ త్రిప్పండి అప్పుడు గంధకం విత్తనాలన్నింటికి పట్టుకుంటాయి. వాటిచుట్టు కొన్ని గంటలముందు విత్తనాలను ఇలాదేని వాటికి ఫలితం? అధికోత్పత్తి! ఎక్కువ లాభం!!!

'అనబ్-ఇ-షాహి' ద్రాక్షపంటకు సూచనలు

1. గుంతలు: 3'+3'×3' నీరు బాగా ఇంకేచెల్కాయామిలో ప్రవేశపెడి గుంతల మధ్య 12 వరుసల మధ్య 24' దూరము వుండాలి

200-800 కిలోల పశువుల పెంట అంతేపైపట్టు 4 కిలోల కర్రబూడిదె 10 కిలోల ఆముదపు లేక వేపపిండి 5 కిలోల సూపర్ ఫాస్ఫేటు, 3 లిపి ప్రతి గుంతలోవేసి నీరుపట్టి ఎరువులమిశ్రమమును స్థిరపడనట్లు చూడాలి.

2 పాటుపట్టుగా ఎదిగిన వాడక మొక్కను నవంబర్ ఫిబ్రవరిలోపాటి క్రమముగా నీరుపట్టండి

3. తీగెలకు పాకించుట: తీగెపందిరి ప్రాంతానికి వెడుపు వాపము అధారముగా కట్టండి

4. ఎరువుల: ప్రతిమొక్కకు అక్టోబర్ మాసములో 100 కిలోల పశువుల పెంట, 8 కిలోల ఆముదపు లేక వేపపిండి, 1 కిలో సూపర్ ఫాస్ఫేటు, 1/3 కిలో యూరియా ఒక కిలో పొటాషియం సల్ఫేట్‌ను ఇవ్వండి. తుమిశమమును మరియొకసారి ఏప్రిల్ కత్తిరింపుకు ముందు ఇవ్వండి మూడవ సంవత్సరములోనూ, ఆతర్వాతను యీ ఎరువుల మిశ్రమాన్ని రెట్టింపు చేయగలి

5. కత్తిరింపు: వాటి వ 20-25 మాసాలకు సంవత్సరానికి రెండుసార్లు ఆకరగా మొక్క ఎదగడానికి ఏప్రిల్-మే లోనూ, పండ్లు కాయడానికి అక్టోబర్, నవంబరులోను కత్తిరించాలి

6. అంతర కృషి: దుక్కిచేసి గొప్పు త్రవ్వి కలుపుమొక్కలు లేకుండా చూడాలి

7. సమంతరతుణకీటకములు తెగుళ్ళు రాకుండా తరచుగా మందులుచల్లడం పిచికారి చేయడం అవసరాలి.

8. పంట దిగుబడి: సక్రమైనపద్ధతుల్లో కోయండి. పచ్చిగా వేసే తరువాత అని పండవు. మూడేళ్ళకరువాత ఎకరాకు లభించే పంట 10,000కిలోలు కిలో ఒకటి రూ 2 - రూ 20,000.

ఇతర వివరాలకు హార్టికల్చరిస్టుతో గాని, వ్యవసాయ కళాశాల వారితో గాని, విస్తరణ విద్యాశాఖవారితోగాని సంప్రదించండి.

సంకరజాతి జొన్న - 1 పంటకు సూచనలు

1. నేలను బాగా తయారుచేయండి.

2 ఎకరాకు 10 బండ్ల పశువుల యెరువు దున్నేప్పుడే వాడండి.

3 రసాయనిక యెరువులువాడండి- కరపారి దున్నే ముందు 100 కిలోల అమ్మోఫాస్, 30 కిలోల యూరియా వాడండి

4 సంకరజాతి జొన్న-1 విత్తనాన్ని గంధకపు పొడితో బాగా కలపండి దీనివల్ల కాటుక తెగులురాదు ఒక చెంచా నిండా గంధకపు పొడి అయితే ఒక ఎకరానికి సరిపడే 2 కిలోల విత్తనానికి చాలు.

5. ఇలా మందుకలిపిన విత్తనాన్ని 6 అంగుళాలమధ్య కాటనుండి వరుసకు వరుసకు మధ్య 24 అంగుళాలుండాలి. రెండుమార్లు కలుపుతీసి గుంటక నడపండి.

7 అంకురముంటేనే రెండుమార్లు ఎంబిడిమందు చల్లండి అర్థలిటర్ మందు 5 లీటర్లనీటిలో కలిపితే ఒక ఎకరాకూ చాలు.

8. పంట దిగుబడి- బాగాకాలపు పంటయితే- ఎకరాకు 600 కిలోలు గాములు దాకా పండుతుంది. అదే నీరు కట్టి పండించిందయితే. జల్లు అళ్ళ రకము- 2 వేల కిలో గాముల దాకా పండుతుంది.

ఈ సాంద్ర పంటపాయ పద్ధతులకు రూ. 110 ఖర్చుపెట్టి గింజలు, గడ్డి నుండి రూ 420 పొందితే లాభము రూ. 310 మిగులుతుంది. అదే నీరు కట్టిన సంకరజాతి జొన్నయితే యింకా ఎంతో లాభము.

నగదులో రసాయనపు పెరువులు కొనలేకుంటే పంచాయతి సమితినుండి తక్కాచి అప్పుల సహాయముపొందండి ఇతర వివరాలు మీ ఫీల్డు ఆసిస్టెంట్ నుండి గాని. గ్రామసేవక్ నుండిగాని; విస్తరణ విద్యాశాఖనుండిగాని పొందవచ్చు.

హార్వెస్టరు ఇంజను స్టార్టు అవటము కంటే యంత్రం పనిచేయటం మొదలు అయ్యేటప్పుడు క్రమతక్కువగా వత్తిడి ముగా ఉండటం చాలాముఖ్యం. మీకు శ్రమలేకుండా త్వరగాపనిజరగాలంటే యంత్రసామగ్రి పొడవకుండా జాగ్రత్త వహించాలి యంత్రం స్టార్టు అవటంలో అవస్థ లేకుండా ఉండేటందుకు కింద కొన్ని చిట్కాలు తెలుపబడినాయి:

1. టాంకులో నూనె మూసివుంచిన వాల్వు తెరచిఉంచి కార్బొరేటర్‌లోకి నూనె తేలికగా వెళ్ళేటట్లు చేయాలి. 2 నూనె ఫిల్టర్‌లోంచి పడేటప్పుడు పదీ అడ్డము తగలకుండా చూడండి 3 నూనెగొట్టంలోంచి ఇంజను వరకూ చేరకుండా గాలి, దుమ్ము, నీరు మొదలగు వాటిని అవకవ్వు. పైపులు ఇంజనుకయితే పైపులు కార్బొరేటర్లలోకి వెళ్ళేందుకు వీలుగా నూనె గొట్టం తప్పించవచ్చు 4. ఇంజనుతగినంత వేడెంతో తీరగటానికి వీలుగా బ్యాటరీఉన్నదీ పరిశీలించండి. హెడ్ లైట్లు బ్యాటరీతానీ, లైట్లువేసి బాటరీ ఉన్నదీ పరిశీలించండి. హెడ్ లైట్లు బ్యాటరీతానీ, లైట్లువేసి బాటరీ ఉన్నదీ పరిశీలించండి. 5 మోటారు వచ్చేటప్పుడు ప్రదేశంవరకూ బ్యాటరీచివర్లు ఒకదానిని కొంచెం అంటిపెట్టుకొని కరెంటు ప్రవహించటానికి వీలుగా ఉండేట్లు జాగ్రత్తవహించండి 6 మప్లర్ సరిగాయనది కానట్లయితే ఇంజను పని చేయటానికి అడ్డముగా వెనుక నుంచి ఒత్తిడిచేయవచ్చు. మప్లర్‌ను తీసేసి ఇంజను స్టార్టు చేయండి వెంటనే స్టార్టు అయితే మప్లర్ మళ్ళీ వెనుకభాగాలో ఉంచేయండి. 7. నూనె సరిగా కాకపోతే దుక్కు వీలుగా తగినంత గాలిని ఎయిర్ క్లీనర్ పంపేవిధముండాలి. ఫిల్టర్‌కు కొంతవరకూ అడ్డుపెట్టినట్లయితే నూనెబాగా నిల్వ ఉంటుంది, డీజిల్ ఇంజను అయినట్లయితే నూనె పాత్రలోనుండి పొర్లకుండా జాగ్రత్త పడండి లేకపోతే నూనెపొర్లి సిలిండర్‌లోకి పోవచ్చు 8 స్పార్క్‌ప్లగ్ పాయింట్లు సరిగ్గా, భంగ ఉండి నాటిమధ్య తగినంత(సుమారు 00.8 నుంచి 0.04 అంగుళాల) ఎడం ఉండాలి ఈవిధంగా ఉన్నే పెట్రోలు ఇంజన్‌లలోని నూనె బాగా కాలుతుంది. డీజిల్ ఇంజన్‌లు అయినట్లయితే ఇంజక్టర్‌లలో ఎక్కువ నూనె ఉండకూడదు.

కోళ్ళకు సరైనఆహారం, ఎక్కువ లాభాలకు సూత్రం

మీ కోళ్ళకు సరిపోయేటట్లుగా అన్ని పోషకపదార్థాలుకలిపిన ఆహారం తయారు చెయ్యడానికి బజారులో సామాన్యంగా దొరికే పదార్థాలను మొదట పరిశీలిద్దాం. ఈ ఆహార పదార్థాలు మూడురకాలు. (1) బలాన్ని, పుష్టినిచ్చే పిండి పదార్థాలు బాగా కలిగినవి (2) గుడ్లు, మాంసం తయారవడానికి ఉపకరించే మాంసకృత్తులు కలవి (3) జీవించడానికి అతి ముఖ్యమైన విటమిన్లు, లవణాలు కలిగి వున్నవి.

పిండి పదార్థాలు-బాగా పుష్టిని కలిగించే ధాన్యాలు, వాటికి సంబంధించిన పదార్థాలు ఉదా: మొక్కజొన్న, జొన్న, గోధుమ నూక, తవుడు మొదలైనవి. కోళ్ళకిచ్చే ఆహారంలో ఎక్కువగా ఉపయోగించేది మొక్కజొన్న ఇది రుచిగావుండి తేలికగా జీర్ణమవుతూపుష్టిని కలగజేసి బలిష్టంగా ఎదగటానికి ఉపయోగపడుతుంది. ఇంకేగాక 'ఎ' విటమిను కలిగుండి లోపలి సొనకు కాంతిమంతమైనపచ్చటి రంగును ఇస్తుంది కాబట్టి కోళ్ల ఆహారంలో 20 నుంచి 80 శాతంవరకూ మొక్కజొన్న సామాన్యంగా వుండితీరాలి

తేలికగా జీర్ణమై పుష్టిని కలుగజేసేందుకు జొన్నకూడా చాలా మంచిది ఐతే మనుష్యులు గూడా దీన్ని ఆహారంగా వాడటంవల్ల ఖరీదు బాగా పెరిగిపోతోంది. గోధుమ నూక అన్నిటిలోకి చవక, బాగా పుష్టినిగూడా నిస్తుంది గోధుమలు మరపట్టేటప్పుడు మిల్లులో ఇది దొరుకుతుంది, జొన్న, మొక్కజొన్నకంటే గూడా దీంలో పైబర్ ఎక్కువగావుండి పుష్టి కలిగించే పదార్థాలు తక్కువ 10 నుంచి 15 శాతంవరకు గోధుమ నూక కోళ్ళ ఆహారంలో వాడతారు.

తియ్యపు నూకలు సాధారణంగా మనుష్యుల ఆహారంలో వాడరు కోళ్ళకు పుష్టినివ్వడానికి ఇవి చాలా మంచివి చవకగా దొరుకుతాయి. 10 నుంచి 15 శాతంవరకూ దీన్నిగూడా కోళ్ళ ఆహారంలో వాడతారు.

కోళ్ళ ఆహారానికి తవుడు వాడకం బాగా ప్రసిద్ధికి వచ్చింది మిల్లులో పడ్డను మరపరితే తవుడు వస్తుంది: దీనిలో ఊక మొదలైనవి వుండగూడదు 30 నుంచి 40 శాతంవరకూ దీనిని వాడవచ్చు. ఐతే ఇది మెత్తగా కాకుండా వుండాలి.

మాంసకృత్తులు:- గుడ్లు, మాంసం తయారవడానికి ఎక్కువగా మాంసకృత్తులు కోళ్ళకు అవసరం. కాబట్టి కోళ్ళ ఆహారంలో మాంసకృత్తుల ప్రాధాన్యం ఎంతైనావుంది ఇవి వేరుశెగ పిండి నువ్వులపిండి చేపమాంసం నెత్తురులేక లివర్ రెసిడ్యూ మొదలైనవాట్లలో లభిస్తాయి. కాబట్టి ఆహారం మాంసహారం రెంటి కాబట్టి లక్ష్యమయ్యే మాంసకృత్తులు కోళ్ళకు అవసరం కాబట్టి పిండిలివర్ రెడూ ఉపయోగి చవచ్చు.

కాకాహారంనుంచి తయారయే మాంసకృత్తులు వేరుశెగపిండినుంచి లభించేవాటికంటే గ్రేడు ఎక్కువ. పైపొట్టుగూడా తీసివేసినదైతే మొదటి రకం కాకపోతే రెండవరకం మీకోళ్ల ఆహారానికి మొదటిరకం పిండి 2శాతంనుంచి 30 శాతం వాడండి

నువ్వులపిండి, వేరుశెనగకంటే ఎక్కువ మాంసకృత్తులు కలిగివుంటుంది అందుకే ఖరీదుగూడా ఎక్కువ చవకగా దొరికితే ఇది సరి వేరుశెనగ సగం వాడండి.

లవణాలు, విటమిలు: క్రింద చెప్పిన మాంసాహారంలో ఎక్కువగా లవణాలు, విటమినులు, వుంటాయి. చేపపొట్టు: ఇందులో భాస్వరం బాగా వుంటుంది ముఖ్యంగా గమనించివలసింది దీనిలో మొత్తం చేపను వాడాలిగాని కేవలం తోక, తల భాగ వాడితే లాభంలేదు. దీన్ని 5 శాతం కోళ్ళ ఆహారంలో కలపండి

లివర్ రెసిడ్యూ: చేపపొట్టుకంటే ఇది చవక 3 నుంచి 5 శాతం దీన్ని కోళ్ళ ఆహారంలో కలపండి

లూసర్న్: కోళ్ళు ఆసక్తితో దీన్ని తింటాయి. దీనిలో మాంసకృత్తులేగాక ఇతర పోషక పదార్థాలేకం లభిస్తాయి- 100 కోళ్ళకు 2,3 కిలోల చొప్పున ఆకుపచ్చనిదాన్ని ప్రతిరోజు వాడండి- ఎండినది 3 నుంచి 5 శాతం వరకూ కోళ్ళ ఆహారంలో వాడండి దీనివల్ల ఇంకా లాభంగుండా వుంది- మొక్కజొన్నలాగా ఇదిగూడా సొనపచ్చగా కాంతివంతంగా తయారయేటట్టు చేస్తుంది-

వంకాయ, బెండకాయలకు సోకే వైరస్ వ్యాధి

వంకాయ ఆకు చిన్న దవటం: ఈ వ్యాధి చాలా దారుణమయినది. ఇది యెక్కువగా సోకితే పంట తీవ్రంగా దెబ్బతింటుంది. ఈ వ్యాధి లక్షణాలలో ముఖ్యమైనది చిన్న ఆకులతో కొమ్మలు అనేకం అయలు దేరటం వ్యాధి పెరుగుతున్న కొద్దీ ఆకులు చిన్నవవుతుంటాయి. ఇంతేగాక పాలిపోయిన రంగులో తయారవుతాయి. వ్యాధిసోకిన మొక్కలు పూలుపూయకుండా పొరలలాగా తయారవుతాయి ఒకవేళ పూలుపూసి కాయలు కాచిన తరువాత ఈ వ్యాధిసోకితే పూలు, కాయలు క్రమేణా రాలిపోతాయి దురదృష్టంకొద్దీ ఈ వ్యాధి అన్ని కాలాల్లోనూ మొక్క స్థాయి నుంచి కాయలు చేతికి వచ్చే లోపల ఎప్పుడయినా సంక్రమించ వచ్చు-

మీ పంటకు ఈవ్యాధి సోకిందని తెలియటంతోటే దాన్ని నిరోధించే ప్రయత్నం చేయండి నిజానికి వైరస్ వ్యాధులకు పరయినమందు యింత వరకూ లేదు వ్యాధిసోకిన మొక్కలను పూర్తి పీకి పారివేసి ఆరోగ్యముగా వున్న మిగిలిన మొక్కలను రక్షించుకోండి. ఆహారం కోసం తినే సీతాకోక చిలుకలు మొక్కలయినవని వ్యాధి సోకిన మొక్కలమీద ఆరోగ్యముగా వుండే మొక్కలమీద ప్రాణి వ్యాధిని వ్యాపింపజేస్తాయి. కాబట్టి డి డి టి, లేక మలాథియన్ రెండు వారాలకు ఒకసారి జల్లండి.

బెండ ఆకుల ఈనెల రంగు మారటం పొలములో బెండ మొక్కలు దూరముమంచి పసుపుపచ్చగాకన్పించటం రయితుల చూసే వుంటారు. దగ్గరగా వెళ్ళి మొక్కనుమాత్రంగా పరిశీలిస్తే ఆకుల ఈనెల రంగు ఆకు పచ్చను చి పసుపుపచ్చకు మారటము వల్ల ఇలా కన్పిస్తూ.దని తెలుసుకుంటారు- వైరస్ వ్యాధి సోకిన మొదట్లో ఈనెల రంగు పసుపుపచ్చగా మారటం స్పష్టముగా తెలియదు వ్యాధి ముదిరిన కొద్దీ లేతఆకులు కూడా పాలిపోయి ఆకుడకూడా ఈనెల మధ్య మినహా మిగతా ఆకుమొత్తం పసుపు పచ్చగా మారిపోతుంది. దీన్ని నివారించటము ఖర్చుతో కూడుకున్నపని. ఆకు క్రింద భాగములో ముదురు ఆకుపచ్చ రంగులో వి ఈనెలు ఉన్నా క్రిందికి వచ్చటం ఈ వ్యాధి లక్షణం ఇంకొక ముఖ్య లక్షణం వ్యాధిసోకిన మొక్కలు పొట్టిగా గిడసబారి పోతాయిగానీ ఎదగవు ఈ వ్యాధి సోకిన తరువాత తయారయిన కాయలు చిన్నవిగా గిడసబారి వుంటాయి. వీటికి ధరకడిపోతుంది

వంకాయకు చేసినట్టుగానే బెండ మొక్కలనుకూడా వ్యాధి సోకినంతనే పీకి పారివేసి మిగిలిన మొక్కలను రక్షించుకోండి ఒక మొక్కమీదనుంచి మరొక మొక్కమీదకు పురుగులు పాకి తగ్గుతాయి కేవేసాయి ఆటువంటప్పుడు ఆరోగ్యకరమయిన మీ మొక్కలను రక్షించడానికి రెండు వారాలకు ఒకసారి మలాథియన్ డి డి టి జల్లండి వ్యాధిసోకిన పొలాన్ని సుమారు రెండు నెలలు ఖాళీగా వుంచి మళ్ళీ బెండ వేయవచ్చు ఇ కోపంట ఆ పొలంలో వేయించి వాటిస్థానే కొత్తవాటిని అమర్చాలి. ఇవన్నీ ఇప్పుడున్న ఉత్పత్తి వ్యవస్థలలోనే ఫ్యాక్టరీ భవనాలలోనే జరగాలి. ఫ్యాక్టరీలలో సామాన్యులు, వస్తువులను ఎత్తడానికి దించడానికీ, ఉత్పత్తి కృషిలోకంటె ఎక్కువమంది మనుష్యులు అవసరం. చెకోస్లొవాకియాలో యిటువంటి నైపుణ్యరహితమయిన శారీరక కృషిలో 15 లక్షలమంది కార్మికులు పాల్గొంటున్నారు. కాబట్టి యీరకం శ్రమను తగ్గించడం అవసరం.

చెకోస్లొవాకియాలో ప్రవేశపెట్టబడిన కొత్త ఆర్థిక నిర్వహణ పద్ధతి ననుసరించి, అభ్యుదయకరమయిన ఉత్పత్తి పద్ధతులూ, వస్తువులూ ప్రవేశపెట్టడంద్వారా అధిక ఫలితాలు లభించడం, తద్వారా కార్మికులకు అధిక ఆదాయాలు లభించడము జరుగుతుంది. కాబట్టి యీ ఖాతిక పోత్సాహాలను అందరు బలపరుస్తున్నారు.

కాకాలూ పారిశ్రామిక విజ్ఞాన పరిశోధన కేంద్రం డైరెక్టరు ఎం.జి.కె. మీనన్ అమెరికా జాతీయ ప్రభుత్వారోగ్య సంస్థ నుండి జరిగిన విరాళంలో తొలికిస్తామొత్తం రు 5,89,926 చెక్కును అమెరికా కాన్సుల్ జనరల్ నుండి అందుకుంటున్నారు.

ఆచరణలో శాస్త్ర విజ్ఞాన విజయాలు

స్వదేశంలోనూ, విదేశాలలోనూ శాస్త్ర విజ్ఞానం, ఇంజనీరింగూ సాధించిన విజయాలను త్వరగా ఆచరణలో పెట్టేందుకు సర్వతోముఖమైన సహాయంచేయడం చెకోస్లొవాక్ ప్రభుత్వ ఇంజనీరింగు సంఘం పని.

దేశంలో వాడకానికీ, ఎగుమతులకూ చెకోస్లొవాకియాకు అవసరమైన ప్రధాన ఉత్పత్తి కార్యక్రమాలలో, ముఖ్యంగా మెకానికల్ ఇంజనీరింగు పరిశ్రమలలో శాస్త్ర విజ్ఞానం. ఇంజనీరింగులను బాగా వినియోగాలలో పెట్టాలి. ఈప్రధాన ఉత్పత్తి కార్యక్రమాలను సాధించేందుకై వివిధదేశాల అనుభవాలను తెలుసుకోవాలి, ప్రపంచ ప్రమాణాలను త్వరితగతిని అందుకోవాలి. ఆంటే లైసెన్సులూ సాంకేతిక, వైజ్ఞానిక పత్రాలు కొనుక్కోవాలి కూడాను.

ఈ చెకోస్లొవాక్ ప్రధానఉత్పత్తి కార్యక్రమాలలో వున్నది ఏరకం వుత్పత్తి? సాధ్యమైనంత ఉన్నత స్థాయిలో స్వయం చలనీకరణసాధనాలతో భారీ ఉత్పత్తిని, అంటే ఎక్కువ మొత్తాలలో వుత్పత్తిని సాగించడం ముఖ్యమైనది. అయితే చెకోస్లొవాకియాకు కొన్ని పరిమిత వస్తువుల విషయాలలో మాత్రమే యీ భారీ ఉత్పత్తి సాగించడం సాధ్యమవుతుంది. చెకోస్లొవాక్ జాతీయార్థిక స్థోమతను గుర్తుంచుకొని కార్మికులు, సాంకేతిక ప్రవీణుల ఉన్నత నైపుణ్యాన్ని సద్వినియోగం చేసేందుకై చెకోస్లొవాక్ ప్రధాన పారిశ్రామికోత్పత్తి కార్యక్రమాలలోచిన్న మొత్తాలలో యంత్రాల ఉత్పత్తి ముఖ్యంగా జరుగుతూంది.

చెకోస్లొవాకు ఉత్పత్తిరంగంలో కొన్ని ముఖ్య శాఖలలో ఎప్పటికప్పుడు మేలురకంవస్తువుల నుత్పత్తి చేసి ప్రపంచ మార్కెట్‌తో పోటీ చేసేందుకై శాస్త్ర పరిశోధనను వృద్ధిచేయడం అవసరం.

చెకోస్లొవాకియాలో శాస్త్ర విజ్ఞాన పరిశోధనలోనూ, తత్సంబంధమైన సంస్థలలోనూ సుమారు 80,00 ఉద్యోగులు పనిచేస్తున్నారు, 1870 నాటికి వారిసంఖ్య 16,000 అవుతుంది. 1965 వంతత్సరంలో శాస్త్ర పరిశోధనకూ అభివృద్ధి కార్యక్రమాలకూ చెకోస్లొవాకియా 6,16కోట్ల కొరున్లు ఖర్చుపెట్టింది. 1970లో యీసంఖ్య 800 కోట్ల కొరున్‌లవుతుంది. ఈ విషయములో చెకోస్లొవాకియా, బాగా పారిశ్రామికమైన దేశాల స్థాయిని చేరుకున్నది. ప్రస్తుత పరిస్థితులలో పెట్టుబడులు, విదేశీమారక ద్రవ్యం పరిమితంగా వున్నందువల్ల పెద్ద పెద్ద పెట్టుబడులుపెట్టడం కష్టమవుతుంది, అందువల్ల చెకోస్లొవాకు జాతీయార్థిక రంగానికి సంబంధించిన దీర్ఘకాలికసమస్యలను పరిష్కరించేందుకు అవసరమయిన వైజ్ఞానిక పరిశోధనాకృషిపై మూలాధారాలను కేంద్రీకరించడం జరుగుతూంది.

ఉత్పత్తి అధునికీకరణ చాలక్లిష్టమయినదనీ, యంత్రాల పునస్సమీకరణ జరగాలి, పాతయంత్రాలను తొలగించి వాటిస్థానే కొత్తవాటిని అమర్చాలి. ఇవన్నీ ఇప్పుడున్న ఉత్పత్తి వ్యవస్థలలోనే ఫ్యాక్టరీ భవనాలలోనే జరగాలి. ఫ్యాక్టరీలలో సామాన్యులు, వస్తువులను ఎత్తడానికీ దించడానికీ, ఉత్పత్తి కృషిలోకంటె ఎక్కువమంది మనుష్యులు అవసరం. చెకోస్లొవాకియాలో యిటువంటి నైపుణ్యరహితమయిన శారీరక కృషిలో 15 లక్షలమంది కార్మికులు పాల్గొంటున్నారు. కాబట్టి యీరకం శ్రమను తగ్గించడం అవసరం.

చెకోస్లొవాకియాలో ప్రవేశపెట్టబడిన కొత్త ఆర్థిక నిర్వహణ పద్ధతి ననుసరించి, అభ్యుదయకరమయిన ఉత్పత్తి పద్ధతులూ, వస్తువులూ ప్రవేశపెట్టడంద్వారా అధిక ఫలితాలు లభించడం, తద్వారా కార్మికులకు అధిక ఆదాయాలు లభించడము జరుగుతుంది. కాబట్టి యీ ఖాతిక పోత్సాహాలను అందరు బలపరుస్తున్నారు.

జాన్‌నియుమన్

చెకోస్లొవాకియా డిప్యూటీ మంత్రి

లేఖావళి

ఖమ్మం రైల్వేస్టేషనులో ప్రయాణీకుల ఇబ్బందులు

అయ్యా!

విజయవాడ, హైదరాబాదు, కాకినాడ- విజయవాడ ప్యాసింజరు ఉదయం 9.00 గంటలకు ఖమ్మం స్టేషనుకు వస్తాయి. అప్పుడు ప్రయాణీకుల వత్తిడి ఎక్కువగా యుంటుంది. చాలమంది "క్యూ"లో నుంచునివున్నా, చివరకుచిల్లర లేదనో, లేక ఒకొక్కరికి ఒక్కొక్కటిస్టాంపు కన్నా యెక్కువ యివ్వనని అంటుంగ్లర్కుఅని టికెట్లుయివ్వటములేదు- పైగా ప్రయాణీకులఎడ చాల నిర్లక్ష్యముగా మొరటుగా ప్రవర్తించి, చిల్లర విసిరిపారవేయటంగూడా జరుగుతుంది. ప్రయాణీకుల కష్టములను గుర్తించి యికనయినా ప్రయాణీకులకు అట్టి యిబ్బందులు లేకుండా చూడవలసినదిగా కోరనయినది.

ఇట్లు

యం. రాధాకృష్ణమూర్తి

ఖమ్మం

పాడ్‌నగరులో బస్సుస్టాండు

ప్రయాణీకుల ఇబ్బందులు

అయ్యా!

మట్లు బాలుగురహబార్లు కూడలి- బస్సులు నిలబడుటకే స్థలము లేదు. బస్సుస్టాండుమ పెద్దదిగా చేయవలెను. నిటివలతి కలిగించవలెను, మరియు నీడకోసము పెల్లర్ మంచిగా చేయవలెను. పెల్లర్ చిన్నది ఉండుటవలన ప్రయాణీకులు ఎనిమిది బజారులలో కూర్చుండు చున్నారు- బస్సుస్టాండును మరియొక తోట పెద్దగా నిర్మించ గలరని, మరుగు దొడ్లు కూడ ఏర్పాటుచేయగలరని ఆర్. టి. సి- వారిని కోరుచున్నాము.

ఇట్లు

వి- నాగయ్య

పాడ్‌నగర్,

అధిక ధరలను అరికట్టాలి

అయ్యా!

ప్రభుత్వముపారు ప్రభుత్వోద్యోగులకు జీతములు యెక్కువచేశారు కాని వారికి యెక్కువ చేసిన జీతముకంటే ధరలు రెడింతలుగా పెరిగిపోయినవి- ప్రభుత్వము వారికి యియ్యమును 92 పైసలకు కిలో చొప్పున అమ్మిన ప్రజలు యెలా బతుకుదురు? ప్రభుత్వోద్యోగులకు జీతములు యెక్కువ చేశారు గాని వీదప్రజలు రోజుకు ఒక రూపాయి సంపాదించుకొని ఎట్లా జీవించ గలరు?

నూనె మిరపకాయలు వస్తు మొదలగునవి యెంతో పెరిగి పోయినాయి. కూలికెసి రోజునకు ఒక్క రూపాయి సంపాదించుకొని 92 కిలో బియ్యము కొని నుంటమంటి పోయిన మిరపకాయలు వస్తునూనె మొదలగు వాటిని ప్రజలు కొనలేరు. ప్రజలు లేకు ఇందు వలన ప్రజలపై దయవుంచి అధిక ధరలను అరికట్ట వలసిందని కోరుతున్నాను.

ఇట్లు

వి- మోహన్ రావు

హిమాయత్ నగర్.

(చిరకాలం చూడుడు)

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఎన్నికల్లో అభ్యర్థనాయకుల పోటీ

కెవాలి, మే 15

కొంచాయిలో జరుగు అలిండియా కాంగ్రెసుకమిటీ సమావేశము ముఖ్యముగా పార్లమెంటరీ బోర్డుమెంబర్ల ఎన్నికపై కేంద్రీకరింపబడే సూచనలు కన్పిస్తున్నవి. ఈఎన్నికకు ప్రాంతీయం అఖండభారతం గాని ఆంధ్ర ప్రాంతము గాదు ఈ సందర్భంలో ఆంధ్రప్రాంతం నుండి మాజీ కాంగ్రెసు అధ్యక్షులు, కేంద్రమంత్రులు, ఆంధ్ర కాంగ్రెస్ రాజకీయాలలో అగ్రనాయకులు అయిన శ్రీ దామోదరం సంజీవయ్య శ్రీ నీలం సంజీవరెడ్డిగార్లు పోటీపడుచున్నట్లు వినుటకెంతయో బాధగా వుంది ప్రజాస్వామ్యయుగంలో ఎన్నికలలో పోటీపడుట వ్యాయమైనా ప్రధానవ్యక్తులు పోటీపడి అంధ్రకు రావలసిన అవకాశాన్ని జారవిడుచుదురేమోనని కాంగ్రెసు కార్యకర్తలు బాధపడుచున్నారు. ఈ ఉభయ నాయకులు తమకున్న పదవులతో తృప్తిపడి ఆంధ్రకాంగ్రెస్ అధిపతి శ్రీ వి. విశ్వనాథరెడ్డి గారికి తోడ మరి యొక సమర్థుడైన వ్యక్తితో అవదటికి వంపుట ఎంతయో సముచితము.

అట్లుగాక యీనాయకులు పోటీపడి ఆంధ్రలో కాంగ్రెసులో ఎర్పడిన నివురుగప్పలను పూడి రోహిణికార్తె మంటలకు తోడుచేయరని రాజో పుజరల్ ఎన్నికలు దృష్టియందుంచుకొని యెవా ఆంధ్ర కాంగ్రెస్‌ను బలపత్రం చేయగలరని ఆశిస్తున్నాము.

అతివాద-మితవాద కమ్యూనిస్టుల మధ్య ఎన్నికల ఒప్పందం

సాధ్యమని పార్టీ కార్యవర్గం ఆశాభావం

విజయవాడ, మే 15

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించే లక్ష్యంతో అతివాద-మితవాద కమ్యూనిస్టు పార్టీలు పరస్పరంగలిగే సీట్ల సర్దుబాటు ఒప్పందం సాధ్యమని పార్టీ కార్యవర్గం ఆశాభావం వెలిబుచ్చింది.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు (మితవాద) పార్టీ కౌన్సిల్ కార్యవర్గము అభిప్రాయపడుతున్నది.

అగ్రి ప్రమాదాల బాధితులకు సానుభూతి

విజయవాడలో గత మూడు రోజులలో జరిగిన భయంకరమైన అగ్ని ప్రమాదాలలో ప్రాణాలు అస్తులు కోల్పోయిన వారికి పార్టీ కార్యవర్గం సానుభూతి తెలియజేసింది. ఈ బాధితులకు ప్రభుత్వం ఉదారంగా సహాయపడాలని కార్యవర్గం తీర్మానం చేసింది.

విశాఖలో ఐదవ ఉక్కు కర్మాగారం

కాంగ్రెసు రాజకీయ సభలో తీర్మాన ప్రతిపాదనకు నిర్ణయం

హైదరాబాద్, మే 15

విశాఖపట్నంలో ఐదవ ఉక్కుక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వాణిజ్య, పరిశ్రమలశాఖ, ఉద్యోగ పథకాలు

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్: హైదరాబాద్-(ఆం.ప్ర.)

"వాణిజ్య పరిశ్రమల శాఖచే (ఉద్యోగపథకాలు) తయారుచేయబడిన కొడుగుల అమ్మకానికి ఒక సంవత్సరమునకు మెసర్స్ లక్ష్మన్ మాన్యు ఫాక్చరింగ్ కంపెనీ జనరల్ బజార్, సికింద్రాబాద్ వారిని సోల్ ఏజంట్ గా నియమించబడియున్నారు.

అసిస్టెంట్ డైరెక్టర్
(ఉద్యోగపథకాలు)

1966-67 సం. రీకాల్ టెండర్ నోటీస్

ప్రముఖ తయారీదారులనుండి దిగుమతి సంతకం చేసిన వారిచే 1966-67 సంవత్సరమునకు "ఆర్. సి. సి. చెత్తకుండీలకు టెండర్" అని పేర్కొని మరో న్యాయం నీడ్డు టెండర్లు కోరుచున్నారు. టెండర్లు 27-5-66 మధ్యాహ్నం 2.00 గం. వరకు హైదరాబాద్ చారమినార్ పోలీసు మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్యశాఖ) కార్యాలయములో అందజేయవలెను. అట్టివి వోజరయిన టెండర్ దార్లు తేక వారి ప్రతినిధుల సమక్షములో ఆరోగ్య వైద్యాధికారిచే తెరువబడును.

అంశం పేరు	కోరబడిన ధరావతు పైకం
ఆర్. సి. సి. చెత్తకుండీలు	రు. 800/-

టెండర్ ఫారములు (మార్చుటకు వీలులేనివి) కోరబడిన అంశపు వివరములు కలిగియుండి టెండర్ నిబంధనల మున్సిపల్ ప్రెజరీనుండి కాపీకి రు. 1/- చెల్లించి 27-5-66 మధ్యాహ్నం 12-30 వరకు పని రోజులలో పొందవచ్చును. టెండర్ ఫారమునకు చెల్లించిన పైకము ఏ పరిస్థితిలోను వాపసు చెల్లించబడదు.

రేట్లు అన్ని వస్తువులలోను, నమూనాల జతపరచి వుండాలి. చెత్తకుండీలు ప్రతిపరి కంట్రాక్టర్ తన స్వంత ఖర్చుపైన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కిల్ ఆఫీసుకాని లేక వైద్యాధికారిచే సూచించబడిన ప్రదేశాలకు సరఫరాయ్యే యెడల సంబంధించిన వర్కిల్ కార్యాలయముల వద్దలో జమ చేయవలెను. ఉత్తర్వు తేదీనుండి (8) మాసములలోపు పూర్తి సరఫరా పూర్తి చేయవలెను. దీనియిన ఇతర వివరములు ఆఫీసు పని రోజులలో ఆరోగ్య వైద్యాధికారినుండి పొందవచ్చును.

ఆరోగ్య వైద్యాధికారి

మీ దంతములు
తెల్లగాను
మరియు
చిగుళ్ళు ఆరోగ్యవంతముగాను
వుండుటకు
వైద్యనాథ్
ఎరుపురంగు
పండ్లపొడినే
వాడండి
వైద్యనాథ్ ఆయుర్వేదిక్ భవన్ ప్రైవేట్ లి.



బ్రిటన్‌లో ప్రత్యేకించి తయారు చేయబడిన తరగతి గదులు. ఒక్కరోజులోనే శ్రేణుల ద్వారా ఈతరగతి గదులను అమర్చిన విచిత్రాన్ని చూస్తున్న పిల్లలు- ఇందులో భారతీయుల పిల్లలు కూడా ఉన్నారు.

విజ్ఞాన రంగం

బ్రిటిషు ఆస్పత్రులలో ఎలెక్ట్రానిక్ "మెదడు" ఉపయోగాలు

రోగులకు నిపుణులూ, డాక్టర్లూ చికిత్సచేయడంలో ఎలెక్ట్రానిక్ "మెదడులుగా" ప్రశస్తి పొందిన కంప్యూటర్ల సహాయం బ్రిటన్‌లో ఇంకా యింకా ఎక్కువ ఆస్పత్రులు తీసుకొంటున్నవి.

ఆస్పత్రిలో కంప్యూటర్ ఉపయోగం ఇదుగో ఇంతవరకూ అని చెప్పదగిన పరిమితి కనిపించదు ఉద్యోగుల వేతనాలను లెక్కకట్టడం, స్టోర్స్‌ను అజమాయిషీచేయడం, సరంజామా, ఉద్యోగులనూ అధికారిక ప్రయోజనం అభిగేట్టు ఉపయోగించడానికి అవసరమయ్యే వివరాలను తయారుచేయడంవంటి పనులన్నింటికి కంప్యూటర్లను ఉపయోగించవచ్చు.

సరే మరి వ్యాధి చికిత్సలో కంప్యూటర్‌చేసే సహాయమేమిటి? కంప్యూటర్‌చేసే పెద్దసహాయాలలో ఒకటి-నిపుణులు కొన్ని గంటలలో లేదా కొన్ని రోజులలో తయారుచేసే లెక్కలను కంప్యూటర్ ఒకటి రెండు నిముషాలలో పూర్తిచేస్తుంది.

ఒక ఉదాహరణ-పుట్టకురుపు వ్యాధి రోగులకు రేడియేషన్ చికిత్సచేసే పద్ధతిని రూపొందించడానికి మెడికల్ ఆటోమేషన్ కేంద్రంలో ఒక కంప్యూటర్‌ను లండన్‌లోని యూనివర్సిటీ కాలేజ్ హాస్పిటల్ ఉపయోగించుచున్నది ఈ యంత్రం వాడుకలోకి రాక పూర్వం రోగి శరీరంలోని ఇతర టిస్యూలకు చెరుపు జరుగకుండా శరీరంలో ఎక్కడ ఎంత రేడియో ధార్మిక శక్తిని ప్రసారం చేయవలసినదీ ఖచ్చితంగా తెల్పడానికి నిపుణులు కొన్ని మండల చిక్కు సమస్యలను పరిష్కరించవలసి ఉండేది. ఒక రోగికి చికిత్స ప్రారంభం కావడానికే చాలారోజులు పడుతూండేది. ఇప్పుడు ఈ యంత్రంలోకి పంపించే కార్యక్రమం యీ పనంతా చేస్తున్నది కొన్ని సంవత్సరాలలో కొన్ని వేలమంది రోగులకు జరిగిన చికిత్స వివరాలను ఈ యంత్రంలోకి పంపిస్తాను. చికిత్సచేయవలసిన రోగి వివరాలను కూడా ఈ యంత్రంలోకి పంపించగానే శరీరంలో కొన్నివందల స్పోట్ల ఖచ్చితంగా ఎంతెంత మోతాదులో రేడియో ధార్మిక శక్తిని ప్రసారం చేయవలసినదీ వివరించేపథకం తయారయి బయటికి వస్తుంది.

అనగా పని చాలా త్వరగా తెలుపడమే కాక చాలా ప్రాణాలను కాపాడడము కూడా జరుగుతుంది. పుట్టకురుపు వ్యాధి రోగి ఆస్పత్రిలో చేరిన తరువాత కొద్ది గంటలలోనే ప్రత్యేక రేడియేషన్ చికిత్స ప్రారంభమవుతుంది.

ప్రకటన

మెదక్ జిల్లా, వర్సాపూర్ తాలూకా తహసీల్ కార్యాలయములో
(A 6/1878/65) A 1/767/66

ఉప్పు సత్యయ్య వగైరాలు V/S లక్ష్మీబాయి వగైరాలు విషయం. S 60/B కౌలుదారి చట్టం.

ఇందుమూలమున శ్రీమతి లక్ష్మీబాయి జేవా సీతారాంరెడ్డి శ్రీరంగవరం తాః మేడ్చెల్ గారికి తెలియజేయునదేమనగా తహసీలు కార్యాలయం నుండి మీ పేర అనేక నోటీసులు పంపితే అవి వాపసు వచ్చుచున్నవి కావున ఈ కేసులో 16-6-1966న విచారణకు నిర్ణయించబడింది. ఆ రోజున మీరు తహసీల్ లో హాజరయి పై చూపబడిన S 60/B కౌలుదారిచట్ట ప్రకారం వామలు పెట్టిన దరఖాస్తు గురించి మీకు యేమైన అభ్యంతరం వున్న రుజువు పరుచవలెను లేనిచో వామల దరఖాస్తును ఒప్పుకోబడును.

తహసీల్‌దార్ ఉత్తర్వు ప్రకారం
వి. లక్ష్మణరావు
అడ్వొకేట్
5-8-504 ముకరంజాంగ్ లైన్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్.

కక్ష్యలో మానంరోజులు పయనించిన "లూనా-10"

సోవియట్ దేశం చంద్రమండలం కక్ష్యలో "లూనా-10" కృత్రిమ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టి ఒక మాసము రోజుల కాలముగడిచింది

కక్ష్యలో ప్రవేశపెట్టబడిన తరువాత గడిచిన మానంరోజుల్లో "లూనా-10" చంద్రమండలం చుట్టూ 244 పరాయాలు ప్రదక్షిణ జరిపి 35 లక్షల కిలోమీటర్ల దూరం పయనించింది. కృత్రిమ చంద్ర మండల ఉపగ్రహం 189 పార్లు పంపిన రేడియో ప్రసారాలద్వారా చాలా సమాచారం సేకరించ బడింది.

ఈవిధముగా సేకరింపబడిన సమాచారమునుండి చంద్రమండల ఉపరితల నిర్మాణం గురించి అక్కడి రేడియేషన్ పరిస్థితులగురించి, చంద్రమండలం చరిపర ప్రాంతాలలో అయస్కాంత అంశాలగురించి, చంద్ర మండల సమీపములోని ఉల్కా పదార్థాల సాంద్రతను గురించి కొన్నివిషయాలు తెలుసుకొనబడ్డాయి

కార్యక్రమాన్ననుసరించి, చంద్రమండల కృత్రిమ ఉపగ్రహం ద్వారా ఇంకా యెక్కువ వైజ్ఞానిక సమాచారం గ్రహింపబడుతుంది.

మోటారుకార్ల భద్రతకు కొత్త పరికరం

వేగంగాపోయే మోటారుకార్ల ఇంజన్‌లు ఉష్ణోగ్రత కారణముగా చల్లబడేసే కొత్తరకం పరికరాలను బ్రిటన్‌లో ఒక సంస్థ తయారుచేసినది. వాహనాల యజమానుల యీ పరికరాలను స్వయంగా తమ మోటారు కార్లకు అమర్చుకొనవచ్చును. రకరకాల మోటారుకార్లకూ ఉపయోగపడుతున్నట్టి పరికరాలు. సాధారణంగా యీ పరికరాలను వాహనం ముందు భాగంలో అమర్చుకొంటారు

భవనాలకు, భద్రతకు ఉపయోగపడే రసాయనం

కాలంగడచినకొద్దీ భవనాలు పాతపడిపోకుండా చేయడానికి ఉపయోగపడే కొత్త రసాయనం బ్రిటన్‌లో తయారయినది. భవనాలకు ఈ రసాయనముతో పూతపుయ్యాలి నూనె, నీళ్ళు, ప్రదావకాల వంటివి పడినా మీ పూత తొక్కుచెదరదు. కలపకూ, లోహాలకూ, ప్లాస్టిక్ భాగాలకూ, కాంక్రీట్ ఇటుకలకూ తుమ్మిశ మూన్ని పూయవచ్చు దుమ్ము దీనా ఈ పూత పూసే భవనాల గోడలకు అంటుకొనదు పూసిన తరువాత 24 గంటలలో మట్టిగా ఎండిపోతుంది.

ప్రపంచ బాల మేధావులు

"విజ్ఞానశాస్త్రం-జీవితం" అనేసోవియట్ పత్రికలో ప్రపంచ బాలమేధావుల గురించి ఒక వ్యాసం ప్రకటించబడినది. రెండువందల సంవత్సరాల క్రితం జర్మనీలో జన్మించిన హీనిక్ హీన్కెన్ అనే బాలుడు మూడవ సంవత్సరములోనే దేవతా కథలను చదవడం, కూడికలను తీసివేతలను చేయడంచేసేవాడు. ఫ్రెంచి భాషను నేర్చుకొన్నాడు భూగోళ శాస్త్రంలో బాల వయస్సులోనే నిష్ణాతుడయ్యాడు. కొయ్యికి పైగా లాటిన్ సామెతలను చెప్పగల్గుతుండేవాడు.

జ్ఞాపించిన ప్రతి వంద మందిలో 80 మంది మాత్రమే పదకొండవ సంవత్సరము తన్నేసరికి విశేష ప్రతిభను ప్రదర్శించ గలుగు కారణ స్థితి వివరణ లెక్కలు తెలియజేస్తున్నాయి పాఠశాలలో బోధించే విషయాలను అతి వేగముగా గ్రహించి అతి మనోవేదనలో ఈ విషయం సాధారణంగా వ్యక్తమవుతుంది.

పాస్కెల్ అనునతడు తన 15 వ యేటనే 100 కొత్త థీరమ్‌లను ప్రతిపాదిస్తూ తన మొట్టమొదటి పరిశోధన గ్రంథాన్ని ప్రకటించాడు. పైథాగొరియన్ శాస్త్రానికి విశాలపరుడయిన వీరు తన పదవ ఏటనే జ్ఞానశాస్త్రములో అత్యంత శాస్త్రీయ చూపుసాగాడు తన తొమ్మిదవ ఏట 18 ఏళ్ళ వయసు జాబురతో పాఠశాలలో చదువుతూ 1 వ ఏట విజ్ఞానశాస్త్రంలో పట్టాన్ని పొందాడు.

కాని ఇందుకు భిన్నంగా జరిగే సందర్భాలు కూడా వుంటాయి మొజార్టు, గోథే, వైరన్, డార్విన, స్కాట్‌లు వారి పాఠశాలలలో మొద్దులుగా పరిగణింపబడినారు కాని తర్వాత మహా మేధావులుగా తయారయినారు.

చిక్కడపల్లి లో లోకల్ రైలు బండి భవనం మార్పు

హైదరాబాద్, మే 15

చిక్కడపల్లిలోని లోకల్ రైలు బండి అధారిటీవారి గంధాలయాన్ని 1-1-280/11-2 నంబర్‌గల ఇంటి నుండి కొత్త భవనం 1-1-189/1-11 14-5-66 నుండి మార్చారు. గంధాలయం కొత్త భవనము ఆంధ్రవిద్యాలయ హైస్కూల్ ఎదురుగావుంది.

చేటినుండి గురువారం వరకు ఉ॥ 11-30 కు ప్రత్యేక ఆటలు

'వాల్మీకి'

తా॥ ఎన్. టి. రామారావు, రాజసులోచన, రాజబాల, గుమ్మడి.

కమల్-హైదరాబాద్

అంజలి

జనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74815
ప్రతిరోజు ఉ॥ 10-30 గం॥

పల్లెటూరి పిల్ల
(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు అంజలి నాగేశ్వరరావు.
రేట్లు: 60 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80.

నేడే చూడండి!

శీష్ మహల్ అమీర్ పేట్ — **అమర్** చిలకలగుడ

నేడే చూడండి

విజయవారి అద్భుత కళాకృతి దీపం

సత్యహరిశ్చంద్ర

దర్శకత్వం కె.వి. రెడ్డి, B.Sc (ఆనర్స్)

అశోక్ హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
--విజయ రిలీజ్

4వ సంయుక్త వారం

మహాలక్ష్మి మూవీస్ సమర్పించు:

భీమాంజనేయ యుద్ధం
(తెలుగు)

తా॥ కాంతారావు, రాజశ్రీ, చలం, రమణారెడ్డి, ఎస్. వరలక్ష్మి, డి. రాజగోపాలరావు, కె. ఈశ్వరరావు, ముక్కామల, విజయశ్రీ

దర్శకత్వం: ఎస్. డి. లాల్ — సంగీతం: టి. వి. రాజు

కమల్ హైదరాబాద్ — **మనోహర్** సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-15 6-15 9-30

మరియు శ్రీనివాస్-వరంగల్
--మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

13వ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు
(తెలుగు)

తా॥ యస్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, శోభన్ బాబు.

సాగర్ హైదరాబాద్ — **అంజలి** సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30
6వ వారం

లక్ష్మీటాకీస్-(వరంగల్)
-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

సోమవారం నుండి గురువారం వరకు
(మే 16 నుండి 19 వరకు)
ప్రతిరోజు ఉ॥ 11.00 కు
ప్రత్యేక ఆట:

సీతారామ కళ్యాణం
(కొత్త ప్రింటు)

తా॥ ఎన్. టి. రామారావు, బి. సరోజ, హరనాథ్, గీతాంజలి.

ఆషాటాకీస్-హైదరాబాద్

12వ సంయుక్త వారం

కొత్త పథకంలో ప్రణయవన్నెలు చేరాల చిత్రీకరించిన చిత్రం

వీనస్ పిక్చర్స్: (మద్రాసు)

సూరజ్
(టెక్నికలర్)

తా॥ వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, దేవిడ్, ఆగ, జానీవాకర్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు
సంగీతం: శంకర్-జైకిషన్

జమ్‌లుద్ మహల్
(పర్‌కండిషన్డ్), హైదరాబాద్
మినర్వా-సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటవేళలలో అడ్వాన్సుగా మీసీట్లు రిజర్వుచేసుకోండి

మరియు **అశోక్** నిజామాబాద్ — **రీగల్** లాహోర్

తదుపరి మార్పు:
రీగల్-బారంగాబాద్
లక్ష్మి-గుల్బర్గా
అశోక్ టేకాయ్ అండ్ కంపెనీ రిలీజ్



బసంత్ హైదరాబాద్ — **అలంకార్** సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రామా-వరంగల్
పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్
---నవయుగ

క్రొత్తది!
తలనొప్పా? రొంపా? ఫ్లూ?
అవెదన్
avedan analgesic tablets with APAP
అద్భుతమగు 'ఎపెప్'తో త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా తగ్గిపోవును



అవెదన్ అదునాతన మైనది. దీనిని వాడి చూడండి. తల నొప్పి, పంటి నోటు, గడ్డి నొప్పి, కండరముల నొప్పి, రొంప, ఫ్లూ మరియు బాధగానుండు రోజులలోను శీఘ్రమైన, చాలా సేపువుండే నివారణకు అవెదన్ స్వల్పకాలపాటే తక్కువగా అయినది

అవెదన్ సాటిలేనిది! ఇది అద్భుతమగు ఎపెప్‌తో సురక్షితముగా, శీఘ్రముగా, ప్రభావముగా బాధను నివారించు ఇతర ఔషధములను కలిపి తయారు చేయబడినది.
అవెదన్ విరుపాయమైనది, ప్రభావవంతమైనది, అలవాటు అవనిది, క్షణములు స్వీకరించుటకు వీలైన బాధ నివారిణి.
కూడాదు 1-2 బిళ్ళలు
బిళ్ళలు ఇంచుమించు 8 సైజులు మాత్రమే!

అవెదన్®
సారాభాయ్ కెమికల్స్
squibb®

నిమిషాలలో పనిచేయును- విశ్రాంతి గంటల కొలది వుంచును!

20-5-66 శుక్రవారం
మధ్యాహ్నం 12-30కు గొప్ప విడుదల
మా మూలు అటలలో
బొంబాయి, మద్రాసు, రెజుమండ్రి, ఢిల్లీ, కేంద్రాలలో పూర్వపు రికార్డుల అధిగమించి విజయవంతగా నడుస్తున్న చిత్రం
మిమ్ము లక్షడుపు బ్రహ్మవ్యాపించిన మన్ని వోన్యం

ఏజంట్ 077.
మిషన్ బ్లడీ మారీ!

(వయోజనులకు మాత్రమే) టెక్నికలర్-టెక్నిస్కోప్

జాన్ కెన్ క్లర్క్, హెల్గా లైన, ఫిలిప్ హ్యాంటర్, మిచ్చెల్, సుసన్ చెరి.

దర్శకత్వం: టెరెన్స్ హాథావే

లిబర్టీ-హైదరాబాద్
శుక్ర, శని, ఆది 4 అటలు: 12-30, 3-30, 6-30, 9-30.
మెజెస్: ధనలక్ష్మి పిక్చర్స్ బ్యాంక్లూ
మెజెస్: హేమా ఫిలిమ్ ఎక్స్ఛేంజి (బెంగుళూరు) రిలీజ్

నేడే చూడండి: నేడే చూడండి:
ఆర్. కె. ఎఫ్. వారి మహత్తర తెలుగు చిత్రం

* వనసుందరి *

జాన్ రాజశ్రీ, పుష్పలత, ఆనంద్, ఎం. ఆర్. రాధా.

రీగల్ రహత్
హైదరాబాద్ ముషీరాబాద్
నేడు 2 అటలు: 6-30, 9-30
—ఉషా ఫిలిమ్స్ రిలీజ్

6వ సంయుక్త వారం
ఉత్కృష్టమైన వినోదాత్మక చిత్రం
శ్రీ ప్రొడక్షన్స్:

దిల్ దియా
దర్ద్ లియా
(ఈస్ట్మన్ కలర్)

KAY PRODUCTIONS
Dil Diya Dard Liya
EASTMANCOLOR
Dilip Kumar
Waheeda Rehman
JOHNNY WALKER
PRAN
SHYAMA
DEHLAVI
SAJJAN
RANI

జాన్ దిలీప్ కుమార్, వహీదా రెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యామ, సజ్జన్, జానీవాకర్.

దర్శకుడు: ఎ. ఆర్. కార్దార్
సంగీతం: నౌషాద్
పాటలు: షకీల్

నౌరంగ్ హైదరాబాద్
ఆషా హైదరాబాద్

రోజు 3 అటలు: 2-45, 6-00, 9-30

ప్యారడైజ్—సికింద్రాబాద్
రోజు 3 అటలు: 2-00, 6-30, 9-30
మరియు నాజ్—పర్భణి రమేష్—నిజామాబాద్

విజయవంతమైన 4వ సంయుక్త వారం
ఎన్నాళ్ళకెన్నాళ్ళకో ఒక హాస్య చిత్రం
తెలుగులో హాస్య ప్రధాన చిత్రాలు చాలా తక్కువ అంధుల అభిమాన హాస్యనటుడు శ్రీ పద్మనాభం అంధుల నందరినీ అలరించేందుకు సమర్పిస్తున్న హాస్య ప్రధాన పాంఘిక చిత్రం
శ్రీ పద్మనాభం సమర్పించు, నటించు

రేఖా మురళి అర్పు: పొట్టి ప్లీడరు
(తెలుగు)



జాన్ శోభనబాబు, గీతాంజలి, పద్మనాభం, బాబ్జీ, రమాదేవి, పేకేటి శివరాం, అంజలి, ప్రభాకరరెడ్డి, సూర్యకుమారి, పద్మశ్రీ జగయ్య.

దర్శకత్వం: కె. హేమాంబరధరరావు
సంగీతం: ఎస్. పి. కోదండపాణి

ప్రభాత్—హైదరాబాద్ రాజేశ్వరి—సికింద్రాబాద్
ప్రతిరోజు 3 అటలు: 2-30, 6-00, 9-30
మరియు రాజేశ్వరి-వరంగల్

ఆంధ్రప్రదేశ్ నాట్యోత్సవాలు

విజయవాడ, మే 15

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారు ప్రతి సంవత్సరం సంగీత నాట్య నాట్యకోత్సవాలు జరుపుదామని నిశ్చయించారు. అందుకుగాను ఏటేటా యిరవై వేల రూపాయలు కేటాయించారు. ఏ పట్టణంలోనైనా స్థానికంగా వున్న సంగీత, నాట్య నాటకసంస్థలు గాని, ఆయా సంస్థలు గాని ముందుకు వచ్చి అహ్వానిస్తే అకాడమీవారు ఉత్సవాల నిర్వహణకు ఉదారంగా సహాయంచేసి బాధ్యతవహిస్తున్నారు విజయవాడ, వరంగల్ పట్టణాల్లోనూ, హైదరాబాద్ నగరంలోనూ సంగీతోత్సవాలు జరిగాయి. హైద్రాబాదు, అనంతపురంప్రాంతాలలో నాటకోత్సవాలు జరిగాయి. యీ సంవత్సరం నృత్య, నాట్యోత్సవాలు విజయనగరంలో గీతా నృత్య, కళా మందిర్ మానసాస్ట్రిస్ సంస్థవారు మేనెల 4, 5, 6, 7 తేదీలలో సంయుక్తంగా యీఉత్సవాలు జరిపించారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖామాత్యులు గౌ. శ్రీ యం. ఆర్. అప్పారావు గారు ప్రారంభోత్సవం జరిపారు. స్థానిక శాసన సభా సభ్యులు శ్రీ భాట్టం శ్రీ రామ మూర్తి గారు అహ్వాన సంఘాధ్యక్షులుగా స్వాగత వచనాలు పలికించారు. ప్రఖ్యాత కూచిపూడి నాట్య కులపతులు శ్రీ చింతా కృష్ణమూర్తి భాగవతులు అధ్యక్షతవహించారు. అకాడమీఅధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు గారు సారధ్యం వహించారు. ఒరిస్సా సాంస్కృతికశాఖ మంత్రి గౌ. శ్రీ సంతోష్ కుమార్ పాహూ చక్కనిఉపన్యాసంచేశారు. యీనాట్యోత్సవాలలో కూచిపూడి నాట్యంలోను భారత నృత్యంలోను సీనియర్, జూనియర్ బాలబాలికలకు పోటీలుఏర్పాటుచేశారు. 7దరఖాస్తులు వచ్చాయి- 64గురు బాలబాలికలు పోటీలో పాల్గొన్నారు. ఆయా నాట్యాచార్యులు తమ తమ శిష్యులకు, శిష్యురాండ్రకు తర్ఫీదు యిచ్చినృత్యంచేయించారు అందరు యించుమించుగా బాగా చేశారు— కూచిపూడి నాట్యంలో సీనియరు ప్రథమబహుమతి విలువగల లోహాయ మానమయిన పీఠమును ఏలూరు కళాశాల త్రి విద్యార్థిని అచార్య వేదాంతం ప్రహ్లాదశర్మ శిష్యురాలునైన చి॥ కోట త్రిపుర సుందరి గెలుచుకున్నది జూనియరులో ప్రథమబహుమతిగూడా అదే కళాక్షేత్రం విద్యార్థిని అయిన చి॥ గద్దెలత గెలుచుకున్నది. మొత్తం మీద ఏలూరు కళాక్షేత్రానికిచెందిన నలుగురు విద్యార్థినులకు బహుమతులు లభించాయి. భరత నృత్యములో సీనియర్సు ప్రథమబహుమతి గుంటూరు చి॥ గోదుబత్యవతికి జూనియర్సు ప్రథమ బహుమతి విజయనగరం చి॥ టి. రాధాకుమారికి లభించాయి. కొన్ని ప్రత్యేక ప్రదర్శనలుగూడ ఏర్పాటు చేయబడినాయి. భారత నృత్యంలో మద్రాసు ఎ. రత్నా పావ అండ్ పార్టీవారి ప్రదర్శన ప్రేక్షకుల మన్ననలను పొందింది. మూడవరోజున ఒడిస్సీ నృత్యం జరిగింది—కటక్ నుంచి కుమారికుంకుమ దాస్ అనే ఆమె అద్భుతంగ్ ఒడిస్సీ నృత్యం చేసింది- ఆమె లాస్యము, వయ్యారము, నృత్యం అత్యద్భుతంగా ఉన్నవి-శ్రీ ఇందా ఆమెనృత్యాన్ని "కాళిదాసుని నూతన నృత్యంతో పోల్చారు- ఉత్సాహాన్నిచ్చేటి ఆ ప్రదర్శనము మకుటాయమానముగా భాసించడంలో అతిశయోక్తి లేదు, ఒరిస్సీవారి దశావతార నృత్యం అద్భుతముగా కన్నులపండువుగా వుంది. ఉత్సవాల ఆఖరిరోజున చింతా కృష్ణమూర్తి భాగవతులకు "భరత కళాప్రపూర్ణ" అనే బిరుదుమ-బంగారు పతకాన్నిచక్కనికల్పిమఅకాడమీ వారు బహూకరించారు-కళింగ భాగవతులో ప్రజ్ఞానిధియైన వరదా ఆదినారాయణగారికి అకాడమీ బహుమతులిచ్చి. అక్కడ గురుకులం ఏర్పాటుచేసిందా—ప్రఖ్యాత నాట్యాచార్యులు, పూర్వప్రజ్ఞాధురంధరులు అయిన ఆచార్యదువ్వూరిజగన్నాథశర్మగారిని అకాడమీవారు శాల్వతో సత్కరించి, యావజ్జీవ జీవనవృతిని ఏర్పాటు చేశారు-ఉత్సవాలు జయప్రదంగా నిర్వహించినందుకు శ్రీ డి.వై సంపత్కుమారు పలువురి ప్రశంసల నందుకున్నారు.

1951 నదీజలాల ఒప్పందాన్ని సవరించరాదు

1963 లో ఆంధ్రకు జరిగిన అన్యాయాన్ని తొలగించాలని శ్రీఫకరుద్దీన్ అహ్మద్‌కు తెన్నేటి, శ్రీవావిలాల అభ్యర్థన

హైదరాబాద్, మే 15

కృష్ణా-గోదావరి నదీజలాల వినియోగంపై 1951 లో జరిగిన ఒప్పందాన్ని మార్చకూడదని నిన్న ఇక్కడకేంద్ర నీటిపారుదలమంత్రి శ్రీఫకరుద్దీన్ అహ్మదుకు ప్రజాపార్టీనాయకులు శ్రీతెన్నేటి విశ్వనాథం, శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య ఒకవినతిపత్రం సమర్పించుకున్నారు.

ఒప్పందం జరిగినపుడు ఏవైనా అతి ప్రధానమైన అంశాలను పరిశీలించని పక్షంలో, ఒప్పందానికి కట్టుబడకుండా పరిస్థితిమైనా ప్రమాదకర్యంశకుపాల్పడిన పక్షంలోనే తప్పనిసరిగా ఒప్పందాన్ని తిరిగి పరిశీలించి సవరించవలసిన అవసరముంటుందని ఈఉభయపాయకులు స్పష్టీకరించారు.

జాతీయ శ్రేయస్సుదృష్ట్యా అధికోత్పత్తి నిస్తోత్సాహపరచే నిమిత్తం ఈ నదీజలాల ఒప్పందాన్ని సవరించ నవసరంలేదని వీరు అన్నారు

1951లో ఆంధ్రకు ఎక్కువనీటిని కేటాయించాలనే దురభిప్రాయము ప్రబలింది. కృష్ణానీటిలో 70 శాతం రావలసివున్నా కేవలం 47 శాతము మాత్రమే కేటాయించారు 1963 లో అప్పటిమంత్రి జాతీయకరంగా దీనిని ఉగ్రీంచారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రైతులసామర్థ్యాన్ని గమనించి కేంద్ర నీటిపారుదల మంత్రి ఈవిషయంలో న్యాయం జరిగేట్టుచూడాలని వీరు విజ్ఞాపన పత్రంలో అభ్యర్థించారు.

ఈజలాలను వాడుకోవడంలోఅన్ని రాష్ట్రాలకు సమానహక్కులువున్నాయని. ఎగువరాష్ట్రాలు ప్రత్యేక హక్కులను కోరేవరకాలు లేవని, 1951 ఒప్పందాన్ని జాతీయదృష్ట్యా అవసరమైతే సవరించే అవకాశాలను జాగ్రత్తగా పరిశీలించాలని శ్రీతెన్నేటి శ్రీవావిలాల పరిశీలించారు.

ప్రధానికి ఒరిస్సా ప్రతిపక్ష నాయకుని విజ్ఞాపన పత్రం

వేలాది ప్రజలకరువుకు గురయినట్లు శ్రీ సింగ్‌దేవ్ వివరణ

భువనేశ్వర్, మే 15

అకలివల్ల ఒరిస్సాలో సరిగ్గాఎందరు మరణించారో అంచనా వేయలేమని, తాము భారత ప్రధానికి సమర్పించిన విజ్ఞాపన పత్రములో శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ సింగ్ దేవ్ వివరించారు.

రాష్ట్రములో పౌరుల విధానాన్ని రద్దుచేయటముచేత అనవసరపు ఖర్చులు రద్దు చేయుటకూ, అంటువ్యాధుల ప్రబల్యాన్ని గుర్తించుటకు వీలు లేకుండా పోయిందని దానిలో శ్రీ దేవ్ వివరించారు.

వస్తులవల్ల మరణించిన వారి శవపరీక్షలు జరుపవలదని వైద్యశాఖను ప్రభుత్వం ఆదేశించినదని వీరన్నారు.

అకలిచావులు సంభవించాయన్నది యేమయినా కొన్ని వేలమంది ప్రజలు పోషణలేక చిక్కి శల్యమయి సంగతివి గురించటం ముఖ్యమన్నారు. వీరు పరిచేస్థితిలోకూడాలేరన్నారు.

శ్రీసురేంద్ర మోహన్‌ఘోష్

న్యూఢిల్లీ, మే 15

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి డిప్యూటీ లీడర్‌గా సురేంద్రమోహన్ ఘోష్ ఎన్నికయినారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో 361మంది ఒకరు, రాజ్యసభనుండి ఒకరు ఉన్నారు.

అమితంగా విమాన బలాన్ని అభివృద్ధి చేస్తున్న చైనా

న్యూఢిల్లీ, మే15

ప్రస్తుతం చైనా అమితోత్సాహముతో ఎత్తిమ ఐరోపా దేశాల నుంచి ముమ్మరంగా విమానాలను, హెలికాప్టర్స్‌ను తెప్పించుకొంటూ అనుపుగా విమాన వాహకయాలను అభివృద్ధిపరచుకోటానికి కావలసినయంత్రసామగ్రిని ముఖ్యంగా రాడార్ యంత్రాలాంగాన్ని కొనుగోలు చేస్తున్నదని చైనాలోని భారతీయ పరిశీలకవర్గాలు తెలుపుతున్నాయి

ఇందుకుగాను ప్రస్తుతం చైనావిదేశవాణిజ్య శాఖకు చెందిన సహాయ మంత్రుల నాయకత్వంలో అయిదు వర్గాలు ఐరోపా ఖండంలో పర్యటిస్తున్నాయని హాంకాంగ్ పత్రికలు ప్రచురించినవార్తలు, చైనా వర్తమాన ధోరణులను తెలుపుతున్నాయి.

చైనాకు యుద్ధ సామగ్రి కాని, యుద్ధానికిగాను సహాయపడే ఏసామగ్రినైనా కాగాని విక్రయించ గూడదని ఐరోపీయ వివిధ ఇదివరకే కొన్ని నియమ నిబంధనలను పాటించుతూ చైనాకు జరిగే ఎగుమతులపై కొన్ని ఆంక్షలు విధించింది అయితే చైనా, పౌరవిమానయాన శాఖ శాంతిపరప్రయోజనార్థం అంటూ ఈ విమానాలను యంత్ర సామగ్రిని కొనుగోలుచేస్తున్నట్టు తెలుస్తున్నది-

బర్మా కాందిశీకుల పునరావాసానికై మైసూరు ప్రభుత్వ ఋణాలు

న్యూఢిల్లీ, మే 15

రాష్ట్రంలో చిన్న చిన్న వ్యాపారాల్ని స్థిరపరచుకొని జీవనోపాధి కల్పించుకోడానికి గాను బర్మానుండి వలసవచ్చిన 32 కుటుంబాలకు మైసూరు ప్రభుత్వం ఋణ రూపములో ధన సహాయం చేసింది ఋణం గా ఇచ్చే మొత్తాన్ని కుటుంబానికి 2 వేలరూపాయలుగా పరిమితం చేయబడింది

రాష్ట్రం లో బర్మానుంచి వచ్చిన కాందిశీకులు మొత్తం 46 కుటుంబాల వారువున్నారు. బెంగుళూరులో కేంద్ర ఆహారాలు సీ ప్రధాన నిర్వహించబడుతున్న ప్రముఖ పరిశ్రమలలో ఈకుటుంబాల వారికి ఉద్యోగాలు చూపించడములో కొంతవరకు ప్రత్యేక అభిమానాన్ని చూపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వము కేంద్రాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

రవాణా సౌకర్యాలులేని పర్వతప్రాంతాలలో డోలీ మార్గాలు

న్యూఢిల్లీ, మే 15

రహదారుల నిర్మాణం అవుతున్నప్పటికీ కష్టతరమైన పర్వత ప్రాంతాలలో డోలీ మార్గాలేశరణ్యాలే అవుతయిన పర్వత ప్రాంతాలలో డోలీ మార్గాలేశరణ్యాలు కల్పించడానికి భారతప్రభుత్వం నిశ్చయించింది ముఖ్యంగా లడక్, కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, అస్సాంలలో త్వరలోనే ఈ డోలీ మార్గాలు నెలకొల్పబడుతాయి.

లడక్‌కు ఈ సౌకర్యం కల్పించటం వలన ప్రపంచపు పైకప్పు కింద ఇంత వరకూ ఒకొక్కతంగాగ దాగి ఉన్న పెక్కు ఖనిజ నిధులను కనుగొనడానికి గాను పరిశీలన కార్యక్రమాలకుమార్గం కల్పించటమే అవుతుంది

కాశ్మీర్‌లో 10 వేలఅడుగులఎత్తున రవాణా సౌకర్యాలులేని యాత్రా కేంద్రాలను ఈ డోలీమార్గాల ద్వారా మామూలు మోటారు రోడ్లతో కలపటం జరుగుతుంది, గుల్మార్గు ప్రాంతంలో పదమూడు వేల అడుగుల ఎత్తున ఉన్న కాన్స్కిర్ కే పరిశోధనా కేంద్రమును అభివృద్ధిపరచటానికి గాను డోలీమార్గం అత్యంత అవసరమైతుంది. రేడియో ధార్మిక ప్రసారాన్ని అణుధూళిని, పరమాణు విచ్ఛేదన ప్రయోగాల్ని పరిగట్టటంలో ఈకేంద్రం పరిపక్వ పరిసిద్ధినే గాంచింది.

అతివాదకమ్యూనిస్టులు

అంతలు విధించవలసిందిగా కాంగ్రెస్ తీర్మానం

అహ్మదాబాదు, మే 15

భారతదేశంలోని అతివాదకమ్యూనిస్టులు, చైనామనవర్తిస్తూ తీవ్రమైన సాయుధ విప్లవాన్ని లేవదీయటానికి ప్రయత్నిస్తున్నారని అస్సాంలో మిజోకొండ ప్రాంతంలో, నాగభూమిలో జరిగిన జాతివిరుద్ధ చర్యల వెనుక వీరి మద్దతు వున్నాయని, ధర్మాన్ని కర్తవ్యాన్ని మరచి దేశద్రోహానికి తలపడుతున్న ఈపార్టీని రద్దుచేయటానికి, సార్టీసభ్యులపై ఆంక్షలు విధించటానికి అవసరమైన తీర్మానాన్ని అహ్మదాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, అఖిలభారత కాంగ్రెస్‌కమిటీసభ్యుడూ అయిన శ్రీ ప్రకాష్ పటేల్, బొంబాయిలో జరుగనున్న అఖిలభారతకాంగ్రెస్‌కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టి నిశ్చయించినట్లు నగర కాంగ్రెసు వర్గాలు తెల్లడించాయి.

(యు. పి యస్)

చిన్నవాలు ఫోటులో ఘోర అగ్ని ప్రమాదం

30 వేల ఆస్తి నష్టం

(గోలొండ ప్రతిక ప్రత్యేక ప్రతినిధి)

ఆర్మూర్, మే 15

నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరు తాలూకా యందున్న చిన్నవాలు ఫోటుగ్రామంలో ఘోరమయినఅగ్నిప్రమాదం సంభవించి దాదాపు 80 వేల విలువగల ఆస్తి నష్టమైనట్లు తెలుస్తున్నది, ఈనెల 11 వ తేదీ ఉదయం 11 స్నర గంటలకు ఊరు చివరనున్న కల్లుదుకాణము పూరిల్లకు నిప్పుఅంటుకొని గాలిదుమారము వలన ఊరుపైకి పోతి మూడు వెంకటిల్లు, 10 పూరిల్లు, దాదాపు 60 బండ్లగడ్డి, రెండు ఎద్దులు, మూడుఆబ్లు, రు 12 వందల నోట్లు అగ్నికి ఆహుతి అయినాయి. ఈఅగ్నిరగులు వున్నప్పుడు గ్రామీణులు తమ తమ పనులపై వెళ్ళుటవలన ఇండ్లలో గల తమ వస్తువులను కాపాడుకొనలేకపోయినారు. అగ్నిప్రమాదాలవల్ల నిర్వాసితులయిన వారి పునరావాసానికి తగుచర్యలు ప్రభుత్వం తీసుకోవలసిని ఈ ప్రాంత ప్రజలు అభ్యర్థిస్తూ ఉన్నారు. జిల్లా పరిషత్తు, పంచాయత్ సమితులు తగు సహాయం చేయవలసిని కోరుతున్నారు. అగ్నికి ఆహుతిఅయిన గృహాలు వ్యవసాయ దారులవేనని కావున అప్పులు సత్వరి కావులు మంజూరు ఇవ్వవలసినని ప్రజలు విజ్ఞప్తి చేయుచున్నారు.

72,500 టన్నుల గోధుమలు

మద్రాసుకు ఈ వారం రాక

మద్రాసు, మే15

అమెరికానుంచి 72 500 టన్నుల గోధుమలో భారీ నౌక ఈ వారము మద్రాసు రేవుకు చేరుకుంటుంది- ఆహార ధాన్యాలు వేసుకొని ఇంతపెద్ద నౌకవచ్చి ఇదివరకు ఇండియాలో దిగేరేవుకూ రాలేదు.

అమెరికాలో 1,01,000 ఎకరాలలో పండిన పంటకు ఇది నమూనా.

ఎస్ ఎస్. మస్టాటన్ అనేనౌకలో మంచి ధాన్యాన్ని చిన్న నౌకలలోకి మార్చివేసి అక్కడి నుంచి ఒడ్డుకు ధాన్యం చేరవేస్తారు-ఆహార ధాన్యాలను కుచ్చాసుకోవటం ఈ విధముగా దింపటం ఇదే మొదటిసారి-ఈ సరుకు దించటానికి 10 రోజులు పడుతుందనుకుంటున్నారు-

ఈనౌక తీసుకొచ్చే ధాన్యములో 31,000 టన్నులు మద్రాసు రేవులో దించుతారు-మిగతా కలకత్తా వెళ్ళుతుంది-

(రెండవపేజీ తరువాయి)

నల్లకుంట పోస్టాఫీసు అధ్వాన్నస్థితి

అయ్యా!

నల్లకుంటలోవున్న పోస్టాఫీసుస్థితి అధ్వాన్నంగావున్నదని తెలుపుటకు వినతిస్తున్నాను. ఈపోస్టాఫీసులో ఒక పోస్టుమాస్టర్ తప్ప ఇంకెవ్వరు పని చేసేవారులేరు అతను ఒక్కడే అన్ని పనులుచూసుకోవలసి రావడంవల్ల ప్రజలకు ఈపోస్టాఫీసులో చాలా జాప్యం ఏర్పడుతున్నది. పోస్టాఫీసు వున్నగది కూడా శిథిలావస్థలోవున్నది కింద వరదనీరాళ్లు ఎగుడుదిగుడుగా వున్నాయి. చేతిలో నుండి లక్షలుజారి పడితే అరాళ్ళసందుల్లోకి పోయి మళ్ళీ దొరకవు దానితోపాటు ఒక ఫ్యాను కూడా ఇందులోలేదు. పోస్టల్ శాఖవారు ప్రత్యేకమానితఈపోస్టుఆఫీసును చక్కనిపరచగలరని, మరికొంతమంది ఉద్యోగుల నియమించగలరని కోరుతున్నాను.

టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి
విద్యానగర్

నేటి రాత్రి నేటి రాత్రి

సంగీతం: పెండ్యాల

దీపక్—హైదరాబాద్ నటరాజ్—సికింద్రాబాద్
నేడు 3 అటలు: 2-15, 6-00, 9-30
అటల సమయములలో అడ్వాన్సు బుకింగ్ కలదు.
మరియు మార్కండేయ వరంగల్ మోహన్ నిజామాబాద్ సుందర్ ఖమ్మంమెట్ట
—ఉషా ఫిలిమ్స్ విడుదల

ఇండియా అణ్వాయుధాలను ఉత్పత్తి చేయాలి

హిందూ మహాసభ అధ్యక్షుని ప్రకటన

గ్వాలియర్, మే 15

మనదేశపుశత్రువులగు చైనా, పాకిస్తాన్‌లు అధునిక ఆయుధాలను అణ్వాయుధ సంపత్తిని కలిగి ఉండటానికి ప్రయత్నిస్తుంటే భారతదేశం చూస్తూ ఊరుకోవటంబాగాలేదని మనం కూడా అణువిజ్ఞానాన్ని అభివృద్ధిపరచుకొని అణ్వాయుధాలను ఉత్పత్తి చేయాలని అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షులు శ్రీ నిత్యవాచారాయణ తెలిపారు.

అఖిలభారత హిందూ మహాసభ స్వర్ణోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ వీరు పైసూచనను చేశారు.

ప్రభుత్వం అణ్వాయుధాలను ఉత్పత్తి చేయమని పట్టుబట్టడం సహేతుకం కాదని విమర్శించారు

6వ సంయుక్త వారం
భారత ప్రభుత్వంచే ప్రాంతీయ "యోగ్యతా పత్రం" పొందిన చిత్రం.
నవకేతన్
ఇంటర్నేషనల్

* గైడ *

న్యూయార్క్‌లో ప్రారంభ కాబడి కలర్ ప్రింట్లు తయారు చేయబడినది)

నిర్మాత: దేవానంద్
దర్శకత్వం: విజయానంద్
సంగీతం: ఎస్. డి. బర్మన్

జాన్ దేవానంద్, వహీదా రెహమాన్, కిశోర్ సాహు, లీలాచిట్నిస్, జాగీర్ దార్, అన్వర్ హుసేన్, ఉల్లాస్, మృదులకాంత్.

ప్యాలెస్ (హైదరాబాద్)
అజంతా (సికింద్రాబాద్)
రోజు 3 అటలు. 2-45, 6-0, 9-30.
రెండు థియేటర్లలో అటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్
కాంప్లిమెంటరీలు తెల్లవి
ప్రారంభమున తప్పక చూడండి
మరియు లిబర్టీ-వాంపేడ్ మోహన్-వరంగల్
శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్